
# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -31- ఆదివారం 22-10-2023 | పేజీలు -4. | వెల రూ.2/-


8లో మళ్లీ బేబి కాంబో రాబోతుందా..?



2లో

## గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ గెలుపు కష్టమే

- కెసిఆర్‌పై కాంగ్రెస్ ఎంఎల్ఎ నర్సారెడ్డి ఆసక్తికర వ్యాక్యలు
- సిఎం ఓడిపోతాడనే భయంతో గజ్వేల్ నాయకులతో ప్రత్యేక సమావేశం
- ఇంటిలిజెన్స్ నివేదిక ఆధారంగా సిఎంకు భయం పట్టుకుంది



2లో

## వ్యక్తిగత దూషణలకు జనసేనలో తావులేదు

- చర్చల్లో పార్టీ విధానాలకు కట్టుబడి మాట్లాడాలి
- ప్రజా ఉపయోగ అంశాలపై బలంగా మాట్లాడాలి
- వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- జనసేన అధికార ప్రతినిధులతో

## బీజేపీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం

- బీసీల్లకు 20 పైగా సీట్లు కేటాయిస్తున్నాం
- 50 పైగా స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కసరత్తు పూర్తి
- అభ్యర్థుల ఎంపికపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్

2లో



## సోనియా గాంధీ బలిదేవత

వివరాలు 2లో

- బతుకమ్మను అవమానిస్తే సహించం
- తెలంగాణను అన్ని విధాలుగా నమ్మకద్రోహం చేశారు
- మలిదశ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు ఎందో బలిదానాలు చేశారు
- కాంగ్రెస్ రాష్ట్ర ఏర్పాటు పట్ల తీవ్ర జాప్యం
- పార్లమెంట్‌లో ఒక్కసారైనా రాహుల్ తెలంగాణ
- ప్రయోజనం గురించి మాట్లాడారా? జీవన్‌రెడ్డికి మైండ్ ఎప్పుడో పోయింది
- ఏం చేశారని ఓట్లు వేయాలి : ఎంఎల్‌ఎసి కవిత




ప్రత్యేక రాష్ట్రం కోసం సీఎం కేసీఆర్ 2009లో దీక్ష చేస్తే ఇచ్చినటువంటి తెలంగాణను వెనక్కి తీసుకొని వందలాది బిడ్డల ప్రాణాలను తీసుకున్న ఇటలీ రాణి సోనియాగాంధీ బలిదేవత అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిప్పులు చెరిగారు. జీవన్ రెడ్డి కొంచెం సోయి తెచ్చుకొని మాట్లాడాలని కవిత సూచించారు.జగిత్యాల, అక్టోబర్21 జనవాహిని



## వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడండి

- నియతృత్వ పాలనలో అరాచకాలు చర్చించండి
- ప్రజా సమస్యలపై బలంగా వినిపించండి
- రాష్ట్రపరా టీ అధికార ప్రతినిధులకు పవన్ దిశానిర్దేశం



అమరావతి,అక్టోబర్21 **జనవాహిని**

టీడీపీతో పొత్తు, వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ప్రస్తు రాజకీయ పరిస్థితులు,పర్యవసానాలపై బాగా ప్రచారం చేయాలన్నారు. ప్రజలు పడుతున్న కష్టాలు, నియంతృత్వ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలని అన్నారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులతో పవన్

మిగతా 2లో

## రాష్టాభివృద్ధిపైనే కెసిఆర్ దృష్టి

మిగతా 2లో

- పగసాధించివుంటే రేవంత్ జైలులో ఉండేవాడు
- చెరుకు సుధాకర్ చేరడం ఆనందంగా ఉంది
- తెలంగాణభవన్‌లో మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్,అక్టోబర్21 **జనవాహిని** తనమే తప్ప పగతనం లేని నాయకుడు కేసీఆర్ అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. నిజంగా కేసీఆర్‌కు పగ ఉంటే ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి ఎప్పుడో జైల్లో కూర్చునేవాడు. కేసీఆర్ ఎంతసేపు ప్రజలకు ఏం చేయాలో ఆలోచిస్తారని హరీశ్‌రావు స్పష్టం చేశారు. మంచినీళ్లు, కరెంట్, ప్రాజెక్టులు ఎలా ఇవ్వాలో కేసీఆర్ ఆలోచించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌కు పని మీద, ప్రజల మీద ధ్యాస, అట్టడుగు వర్గాలపై ప్రేమ. నా రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆలోచించే నాయకుడు కేసీఆర్. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను మూడోసారి గెలిపించుకోవాలి. ఇవాళ రాష్ట్రం సంతోషంగా సుభిక్షంగా ఉందంటే దానికి కారణం కేసీఆర్.



## కాంగ్రెస్‌లో సీనియర్లకు అవమానం

**బిసిలను అణగదొక్కే యత్నాలు**

**మంత్రుల సమక్షంలో బిఆర్ఎస్‌లో చెరుకు చేరిక**

హైదరాబాద్,అక్టోబర్21 **జనవాహిని**

కాంగ్రెస్, బిజెపిల తీరుతో విసిగిన అనేకమంది బిఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రులు హరీష్ రావు, కెటిఆర్‌లు అన్నారు. వివిధ పార్టీల్లో ఇమడలేక, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఇందుకు పొన్నాల లక్ష్మయ్య, చెరుకు సుధాకర్‌ల ఆగమనమే నిదర్శనమని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, పీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు కలిసి చెరుకు సుధాకర్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు

మిగతా 2లో

## గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ గెలుపు కష్టమే

సిద్దిపేట,అక్టోబర్21:ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "సీఎం కేసీఆర్ గజ్వేల్‌లో కాకుండా వేరే నియోజకవర్గంలో గజ్వేల్ కార్యకర్తలతో మీటింగ్ పెట్టి నాపై దయ చూడాలని, ఇకపై నెలకు ఒక సారి మీతో ఉంటా అని చెప్పే దుస్థితికి వచ్చింది" అంటూ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాలలో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి కాని ఎప్పుడు వాళ్ళ కార్యకర్తలను బ్రతిమిలాడలేదన్నారు. 10 సంవత్సరాలలో గజ్వేల్ నియోజకవర్గం మండలాలకు ఇంతవరకు వెళ్ళలేదన్నారు. రైతు ఆత్మహత్యలు చేసుకుంటే, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాక ఎంతో మంది చనిపోయారని.. ఇంత వరకు వారిని పట్టించుకోలేదన్నారు. సిద్దిపేట నుంచి గజ్వేల్‌కు బ్రతికి వచ్చిన తమరు గజ్వేల్‌పై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ఇంతవరకు గజ్వేల్‌కు ఏమీ చేయలేదని.. ఇకపై చేస్తా అని అంటున్నారు, అంటే ముఖ్యమంత్రికి 8 సంవత్సరాలు సరిపోదా అని ఆయన ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌లో గజ్వేల్‌లో ఒడిపోతాననే భయంతోనే కార్యకర్తలతో మీటింగ్ పెట్టి బతిమిలాడుతున్నారన్నారు. "నేను గజ్వేల్ లోకల్ వాడిని మీతోనే ఉంటా" అని చెప్పుకొచ్చారు.5 సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినవి కూడా కేసీఆర్ 10 సంవత్సరాలలో ఇవ్వలేదని మండిపడ్డారు. దత్తత తీసుకున్న గ్రామాలలో కూడా పెంకుటిల్లు కూల్చి ఇప్పటి వరకు వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదన్నారు. వర్గల్‌లో ప్రభుత్వ భూమిని తీసుకొని వారికి సరైన నష్టపరిహారం కూడా ఇవ్వకుండా, వాళ్ళకి ఇస్తానన్న ప్లాట్‌కు కూడా ఇవ్వకుండా ఆ భూములను కోట్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మల్లన్నసాగర్‌లో భూములు కోల్పోయిన వారికి ఇప్పటికి ప్యాకేజీలు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వకుండా వాళ్ళను అడ్డా మీద కూలీలను చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాగానే భూ నిర్వాసితులకు సరైన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం, గజ్వేల్ ప్రజల ఆశీర్వాదంతో గజ్వేల్‌లో గెలిచాక కేసీఆర్ చేయని అభివృద్ధిని తాను చేసి చూపిస్తానని నర్సారెడ్డి స్పష్టం చేశారు.

## కొత్తగా నలుగురు న్యాయమూర్తుల ప్రమాణం

వీరిలో ఇద్దరు ఇతర రాష్ట్రాలకు బదిలీ కాగా, కర్ణాటక నుంచి జస్టిస్ నరేందర్ బదిలీపై ఏపీ హైకోర్టుకు వస్తున్నారు. కొత్తగా నియమితులైన వారితో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కు చేరింది. న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారానికి ముందు ఏపీ సీఎం జగన్, గవర్నర్ నజీర్ తో రాజ్ భవన్ లో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, నవంబర్ 1న వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డుల ప్రదానోత్సవానికి గవర్నర్ ను సీఎం ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

# వ్యక్తిగత దూషణలకు జనసేనలో తావులేదు

అమరావతి,అక్టోబర్21:జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులతో పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. టీడీపీతో పొత్తు, వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. చర్చల్లో పార్టీ విధానాలకు కట్టుబడి మాట్లాడాలి.. వ్యక్తిగత అభిప్రాయాలు, దూషణలకు తావు లేదు.. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో అధికార ప్రతినిధులది గురుతర బాధ్యత అని చెప్పుకొచ్చారు. ప్రజా ఉపయోగ అంశాలపై బలంగా మాట్లాడాలి.. ఎవరైనా ఒక నాయకుడు ప్రభుత్వ పాలసీలకు ఆటంకం కలిగించినప్పుడు అతని విధానాలు, చేసిన తప్పుల గురించి బలంగా ప్రస్తావించండి అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. కులాలు, మతాల గురించి మాట్లాడాల్సినప్పుడు రాజ్యాంగానికి లోబడి మాత్రమే మాట్లాడాలి అని పవన్ కళ్యాణ్ తెలిపారు. అన్ని మతాలను ఒకేలా గౌరవించాలని, దేవాలయం, చర్చి, మసీదులపై దాడులు జరిగినప్పుడు ఒకేలా స్పందించాలి.. ముఖ్యంగా టీవీ చర్చలకు వెళ్లే వారు రాజకీయాలు, సమకాలీన అంశాలు, ప్రజా సమస్యలపై లోతుగా అధ్యయనం చేయండి అని ఆయన అన్నారు. అనవసర విషయాలు, వ్యక్తిగత దూషణలు సమాజానికి హాని చేసే విధంగా చర్చలు ఉండకూడదు.. సోషల్ మీడియాకు అనవసరమైన ఇంటర్వ్యూలు ఇవ్వొద్దు.. వాటివల్ల కొన్నిసార్లు లేనిపోని అనుమానాలకు తావిచ్చే ప్రమాదం ఉంది అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అదే విధంగా సోషల్ మీడియాలో వచ్చిన ఒక సమాచారాన్ని నిర్ధారించుకోకుండా మరొకరికి పంపడమో, దానిపై హడావిడి చేయడమో వద్దు అని పవన్ చెప్పారు. పార్టీ ప్రతినిధిగా ఉంటూ సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టవద్దు.. పార్టీ ప్రతినిధులు కేవలం పార్టీ కోసం మాత్రమే మాట్లాడాలి.. నా సినిమాలు, కుటుంబ సభ్యులపై వచ్చే విమర్శలపై కూడా స్పందించవద్దు.. అలా స్పందించుకుంటూ వెళ్తే మన లక్ష్యం పక్కదారి పట్టే అవకాశం ఉంది.. జీరో బడ్జెట్ రాజకీయాలనే అంశం మీద నేను అభిప్రాయాలు చెప్పలేదు.. అదెలా పుట్టిందో తెలియదుగాని నేను జీరో బడ్జెట్ పాలిటిక్స్ చేస్తానని ఆయన ప్రచారం చేశారు.. ఓట్లను నోట్లతో కొనే వ్యవస్థను మార్చే విధానం గురించే నేను మాట్లాడాను అని పవన్ కళ్యాణ్ అన్నారు. అంతేగానీ ఎన్నికల ప్రక్రియలో కార్యకర్తలకు మంచినీళ్లు, టీ కూడా ఇవ్వకుండా పని చేయించుకోవడం గురించి కాదు.. ఈ వ్యవస్థలో మార్పు ఇప్పటికప్పుడు సంభవిస్తుందని అనుకోవడం లేదు.. రాజకీయాల్లో ఎప్పుడూ శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు.. మన పార్టీ కమ్యునిస్టులతో కలసినా, బీజేపీతో కలసినా, టీడీపీతో పొత్తు ఉన్నా అది రాష్ట్ర ప్రజలకు మేలు చేయడానికే విషయాన్ని చర్చల్లో అవసరం అయిన సందర్భాల్లో ప్రస్తావించాలి అని ఆయన తెలిపాం

# సోనియా గాంధీ బలిదేవత

జగిత్యాల, అక్టోబర్21 నన్ను క్వీన్ ఎలిజబెత్ రాణి అని పిలుచుదు కాదు.. నేను మీ ఇటలీ రాణిని కాదు. మీ ఇటలీ రాని లెక్క నేను వందలాది తెలంగాణ బిడ్డల ప్రాణాలను నేను బలి తీసుకోలేదు. మీరు దిగజారిపోయి హోదాను మరిచిపోయి తెలంగాణకు ప్రతీక అయినటువంటి బతుకమ్మను అవమానించినా కూడా నేను సంయమనంతో మాట్లాడుతున్నాను అని కవిత వ్యాఖ్యానించారు. జగిత్యాల ప్రజలు జీవన్ రెడ్డిని తప్పకుండా తిరస్కరిస్తారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ బబ్బర్ షేర్ కాదు? ఆయన పేపర్ టైగర్ అని కవిత మండిపడ్డారు. మెట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ.. నెహ్రూ కాలం నుంచి వాళ్ల కుటుంబానికి తెలంగాణతో అనుబంధం ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారని, తెలంగాణతో రాహుల్ గాంధీ కుటుంబానికి నమ్మకద్రోహపు అనుబంధం ఉన్నదని మండిపడ్డారు. 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన 369 మందిని తుపాకులతో కాల్చి చంపించిన చరిత్ర కాంగ్రెస్‌ది అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బిడ్డ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఉన్న అంజయ్యను రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ అవమానించారని చెప్పారు. సీఎం కేసీఆర్ చావు నోట్లో తల పెడితే 2009లో తెలంగాణ ఏర్పాటును ప్రకటించి మళ్లీ వెనక్కి తీసుకుంటే వందలాదిమంది బిడ్డల చావులకు సోనియాగాంధీ కారణమయ్యారని అన్నారు. ప్రజా పోరాటాలతోనే 2014లో తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు. ఆ తర్వాత కూడా తెలంగాణ కోసం పార్లమెంటులో సహకారంగా ఒక్క మాట కూడా రాహుల్ గాంధీ మాట్లాడలేదని కవిత పేర్కొన్నారు. ఆయన రాహుల్ గాంధీ కాదు? ఎలక్షన్ గాంధీ. ఎన్నికలు రాగానే అనుబంధము, కుటుంబము, మన్నుమశానం అని చెబుతున్నారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రలో కలిపినప్పుడు, హైకోర్టు కావాలని మేము పార్లమెంట్‌లో పోరాటం చేసిననాడు, విభజన హామీల్లో ఒక్క హామీని కూడా బీజేపీ ప్రభుత్వం నెరవేర్చకపోతే, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోతే, రాహుల్ గాంధీ ఎక్కడున్నారు? ఎందుకు మాట్లాడలేదు ? మాట్లాడే మనసు ఎందుకు రాలేదు ? అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. పార్లమెంటులో సోనియాగాంధీ ఆంధ్రకు రావలసిన హక్కుల గురించి మాట్లాడారు కానీ తెలంగాణ హక్కుల పై మాత్రం మాట్లాడలేదని కవిత ఎండగట్టారు. పార్లమెంటులో తెలంగాణను నరేంద్ర మోదీ అవమానం చేసినప్పుడు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ సభలోనే ఉన్నా కూడా అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు. ఇటువంటి రాహుల్ గాంధీ మనకు కావాలా లేదా కేసీఆర్ కావాలా అన్నది ప్రజలు ఆలోచించాలని ప్రశ్నించారు. తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఆనాడు దీక్ష చేశారు. ఆంధ్ర సొమ్ములతో ఉద్యమ సమయంలో జరిగిన ఎన్నికల్లో మద్యం, డబ్బులను అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విచ్చలవిడిగా పంపిణీ చేయించారు. ఇదే కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తే కేసీఆర్‌ను ప్రజలు కడుపులో పెట్టుకొని కాపాడుకున్న విషయం వాస్తవం కాదా? 2009లో 11 రోజులు చావు నోట్లో తలపెట్టి సీఎం కేసీఆర్ సాధించుకొచ్చిన తెలంగాణని వెనక్కి తీసుకున్నటువంటి బలిదేవత ఇటలీ రాణి సోనియాగాంధీ అని ధ్వజమెత్తారు. బతుకమ్మ మీద గౌరమ్మ బదులు ఇంకేదో పెట్టుకుని పండగ చేసుకుంటామని కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఆయన వయస్సు ఏంది? ఆయన మాట్లాడుతున్న మాటలు ఏంది? ఆయన స్థాయి, గౌరవం ఏంది? ఒక్క ఎన్నిక గెలవడానికి ఇంత దిగజారి మాట్లాడుతారా? ఇంత అవమానం చేస్తారా? ఉద్యమ సమయంలో నిర్బంధం ఉన్న కాలంలో ఆడబిడ్డలు సగర్వంగా ఆత్మ గౌరవానికి ప్రతీక అని నెత్తిమీద పెట్టుకుని మోసినటువంటి బతుకమ్మను అవమానించిన జీవన్ రెడ్డిని పక్కన పెట్టుకొని రాహుల్ గాంధీ జగిత్యాలలో ముచ్చట్లు చెప్పారు దొరలు,అయితే మంథనిలో దొర అయిన శ్రీధర్ బాబును పక్కన పెట్టుకొని రాహుల్ గాంధీ అలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని కవిత విమర్శించారు.

# కాంగ్రెస్‌లో సీనియర్లకు అవమానం

(మొదటి పేజి (తరువాయి)



. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, చిరుమర్తి లింగయ్య, గాయకుడు ఏపూరి సోమన్నతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.బీసీ నేతల విషయంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతల తీరును నిరసిస్తూ డాక్టర్ చెరుకు సుధాకర్ ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఏ పదవీ లేకపోయినా భరించవచ్చు గానీ ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనం అని భావించి రాజీనామా చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో ఆర్థిక పరిపుష్టి కలిగిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని, మధుయాష్కీ వంటి బీసీల నేతల స్థాయిని తగ్గిస్తూ అవమానకరంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చెప్తున్న సామాజిక న్యాయం కేవలం రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ మాటల్లో తప్ప ఆచరణలో లేదని విమర్శించారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు సీట్లు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ చివరకు మోసం చేసిందని దుయ్యబట్టారు. బీసీలకు కేటాయించిన 12 సీట్లలో ఐదు చోట్ల ఎప్పుడూ కాంగ్రెస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు. వీటిని పట్టుకుని బీసీలకు 12 సీట్లు ఇచ్చామంటూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెక్కిరింపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.
పొన్నాల లక్ష్మయ్య రాజీనామా సమయంలో రేవంత్‌రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# బీజేపీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం

హైదరాబాద్,అక్టోబర్21 అభ్యర్థుల ఎంపికలో బీజేపీ సామాజిక న్యాయం పాటిస్తుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మూడు రాష్ట్రాల అభ్యర్థుల ఎంపిక పై బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ చర్చించిందని అన్నారు. తెలంగాణ నుంచి 50 పైగా స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కసరత్తు పూర్తి చేసి కేంద్ర ఎన్నికల కమిటీకి అందించామన్నారు. ఏక్షణంలో అయినా అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. అభ్యర్థుల ఎంపికలో బీజేపీ సామాజిక న్యాయం పాటిస్తుందని స్పష్టం చేశారు. సీట్ల కేటాయింపులో మహిళలు,బిసిలకు పెద్ద పీట వేసిన ఘనత బీజేపీకి దక్కుతుందన్నారు. మహిళలకు సీట్ల విషయంలో బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు.
ఢిల్లీలో కవిత ధర్నాలు చేసింది కానీ.. మహిళలకు సీట్లు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి విడతలో బీసీలకు 20 పైగా సీట్లు కేటాయిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ,బీఆర్ఎస్ లు బీసీలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బీసీల సేవలు వాడుకుని వదిలేస్తున్నారని తెలిపారు. బీసీ సమాజం బీజేపీ వైపు చూస్తోందన్నారు. బీసీలకు పెద్దపీట వేస్తున్న పార్టీ బీజేపీనే అన్నారు. బీసీల కోసం అనేక సంక్షేమ పథకాలను బీజేపీ అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ ,బీఆర్ఎస్ బీసీలను బానిసలుగా చూస్తున్నారని తెలిపారు. బీసీలకు బీజేపీ అవకాశం కల్పిస్తుందన్నారు. రాజా సింగ్ సస్పెన్షన్ పోటీ అంశాన్ని అధిష్టానం పరిశీలిస్తోందన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ కంటే ఎక్కువ స్థానాలు బీసీలకు బీజేపీ కేటాయిస్తుందని అన్నారు. ప్రధాని మోడీ సహా కేంద్రమంత్రులు, బీజేపీ కీలక నేతలు తెలంగాణ ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటారని తెలిపారు.

## జైలుకి పంపించే బాధ్యత నాదే

హైదరాబాద్,అక్టోబర్21 మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కూడా దొంగ, ఇద్దరు దొంగలు తయారు అయ్యారని, భూకబ్జా దారులంటూ..వాళ్లను జైల్ కి పంపించే బాధ్యత నాదే అని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బోడుప్పల్ లో బిఆరెస్ పార్టీ కార్యాలయాన్ని మల్లారెడ్డి ప్రారభించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే చరిత్ర అని అన్నారు. సీఎంగా కేసీఆర్ అయ్యాకనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకున్నారు. కొత్తగా 10 పథకాలు కేసీఆర్ తిసుకువచ్చారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. కాంగ్రెస్ అంటే మోసం, దగా పార్టీ అని కీలక వ్యాఖ్యలు చేశారు.

# వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడండి

(మొదటి పేజి (తరువాయి)

కళ్యాణ్ సమావేశం నిర్వహించారు. చర్చల్లో పార్టీ విధానాలకు కట్టుబడి మాట్లాడాలి. వ్యక్తిగత అభిప్రాయాలు, దూషణలకు తావు లేదు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో అధికార ప్రతినిధులది గురుతర బాధ్యత. ప్రజోపయోగ అంశాలపై బలంగా
మాట్లాడండని పిలుపునిచ్చారు. ఎవరైనా ఒక నాయకుడు ప్రభుత్వ పాలసీలకు ఆటంకం కలిగించినప్పుడు.. అతని విధానాలు, చేసిన తప్పుల గురించి బలంగా ప్రస్తావించండి. కులాలు, మతాలు గురించి మాట్లాడవలసి నప్పుడు రాజ్యాంగానికి లోబడి మాత్రమే మాట్లాడాలన్నారు. అన్ని మతాలను ఒకేలా గౌరవించాలని, దేవాలయం లేదా చర్చి లేదా మసీదులపై దాడులు జరిగినప్పుడు ఒకేలా స్పందించాలన్నారు. ముఖ్యంగా టీవీ చర్చలకు వెళ్లే వారు రాజకీయాలు, సమకాలీన అంశాలు, ప్రజా సమస్యలు పై లోతుగా అధ్యయనం చేయండి. అనవసర విషయాలు, వ్యక్తిగత దూషణలు సమాజానికి హానిచేసే విధంగా చర్చలు ఉండకూడదు. సోషల్ మీడియాకు అనవసరమైన ఇంటర్వ్యూలు ఇవ్వొద్దన్నారు.



వాటివల్ల కొన్నిసార్లు లేనిపోని అనుమానాలకు తావిచ్చే ప్రమాదం ఉంది. అదే విధంగా సోషల్ మీడియాలో వచ్చిన ఒక సమాచారాన్ని నిర్ధారించుకోకుండా మరొకరికి పంపడమో,
దానిపై హడావిడి చేయడమో వద్దు. పార్టీ ప్రతినిధిగా ఉంటూ సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టవద్దు. పార్టీ ప్రతినిధులు కేవలం పార్టీ కోసం మాత్రమే మాట్లాడాలి. నా సినిమాలు, కుటుంబ సభ్యులపై వచ్చే విమర్శలపై కూడా స్పందించవద్దు. అలా స్పందించుకుంటూ వెళ్తే మన లక్ష్యం పక్కదారి పట్టే అవకాశం ఉంది. జీరో బడ్జెట్ రాజకీయాలు అనే అంశం మీద నేను అభిప్రాయాలు చెప్పలేదు. అదెలా పుట్టిందో తెలియదుగాని నేను జీరో బడ్జెట్ పాలిటిక్స్ చేస్తానని ప్రచారం చేశారు.' అని పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నేను అన్నది ఓట్లను నోట్లతో కొనే వ్యవస్థను మార్చే విధానం గురించి. అంతేగానీ ఎన్నికల పక్రియలో కార్యకర్తలకు మంచినీళ్లు, టీ కూడా ఇవ్వకుండా పని చేయించు కోవడం గురించి కాదు. ఈ వ్యవస్థలో మార్పు ఇప్పటికప్పుడు సంభవిస్తుందని అనుకోవడం లేదు. బీజేపీతో కలసినా, టీడీపీతో పొత్తు ఉన్నా అది రాష్ట్ర ప్రజలకు మేలు చేయడానికే విషయాన్ని చర్చల్లో అవసరం అయిన సందర్భాల్లో ప్రస్తావిం చాలి. ఇతర పార్టీలతో జత కట్టకుండా ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీలు ఉండవన్న విషయాన్ని మరచిపోవద్దు. అదే విధంగా ఏ రాజకీయ పార్టీకి, ఏ నాయకుడికీ నేను వ్యతిరేకం కాదు. వ్యక్తిగతంగా వారు నన్ను దూషించినా శత్రువుగా పరిగణించను.

# రాష్ట్రాభివృద్ధిపైనే కెసిఆర్ దృష్టి

(మొదటి పేజి (తరువాయి)

కేసీఆర్ ఉన్న తొమ్మిదిన్నరేండ్లలో కరువు, కర్ఫ్యూ లేదు. కాంగ్రెసోళ్లు వస్తే కరువులు, కర్ఫ్యూలు తప్పకుండా వస్తాయని హరీశ్‌రావు హెచ్చరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా హరీశ్‌రావు ప్రసంగించారు. సుధాకర్ అన్న సొంతింటికి రావడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగంలో ఉండి, కరుడుగట్టిన ఉద్యమకారుడిగా పని చేశారు. తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డవారు. ఇవాళ బాగా ఆలోచించి ఈ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వం ఉంటేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని నమ్మి, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరారని హరీశ్‌రావు తెలిపారు. ఉద్యమకారులపై తుపాకీ గురి పెట్టిన వ్యక్తి.. ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డేమో ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయారు. వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి. తన ప్రాణాన్ని సైతం ఇవ్వడానికి సిద్ధపడ్డ నేత కేసీఆర్ అని తెలిపారు. నిన్న మొన్న
రాహుల్ గాంధీ వచ్చిండు. బీజేపీకి వ్యతిరేకండగా పోరాడడమే నా డీఎన్ఏలో ఉన్నదని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి డీఎన్ఏలో ఏమున్నదో కనుక్కోండి. ఏబీవీపీ, బీజేపీ, తెలుగుదేశం పార్టీ ఉన్నదా..? బీఆర్ఎస్ ఉన్నదా..? కాంగ్రెస్ ఉన్నదా..? ఆయన డీఎన్ఏలో ఏమున్నదని అడుగుతున్నానని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎన్ని పార్టీలు మారిండు ఆయన. మీ డీఎన్ఏ, ఆయన డీఎన్ఏ మ్యాచ్ అవుతదలేదు. అది సరి చేసుకోండి. ఓటుకు నోటు చేసులో అడ్డంగా దొరికిపోయిన దొంగను పక్కన పెట్టుకుని రాహుల్ అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. రాహుల్ విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కరువయ్యారని హరీశ్‌రావు పేర్కొన్నారు. నీ తల్లిని బలిదేవత, బండబూతులు తిట్టిన వ్యక్తికి పీసీసీ అధ్యక్షుడిగా నియమించుకున్నారు. కుటుంబ పాలన అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో గాలి లేదు. అభ్యర్థులను డిక్లేర్ చేస్తలేవు. విషయం లేక రాహుల్, రేవంత్ విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. రాహుల్ గాంధీ తన పేరును రాంగ్ గాంధీగా మార్చుకోవాలి. అబద్ధాలు ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం
చేసే ప్రయత్నం చేస్తున్నాడు. ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం కొన్నామని అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. మన కేసీఆర్ పండించిన పంటంత కొన్నాడు. ఛత్తీస్‌గఢ్‌లో కేవలం ఎకరానికి 13 క్వింటాల్స్ కొన్నారు. యాసంగిలో ధాన్యం అసలే కొనలేదు కాంగ్రెస్ పార్టీ అని హరీశ్‌రావు మండిపడ్డారు. కర్ణాటకలో ఐదు గంటల కరెంట్ కూడా వస్తలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఇది కాంగ్రెస్ పరిస్థితి. తెలంగాణను వచ్చి ఉద్ధరిస్తం అంటే మోసం చేయడం కాదా..? రాజస్థాన్, హిమా చల్‌లోనూ అదే పరిస్థితి. కేసీఆర్ పాలన గొప్పగా ఉంది. మాట మీద ఉండే నాయకుడు కేసీఆర్.

# బంగారం నగదు పట్టుబడితే- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

## జిల్లా ఎన్నికల అధికారి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి( అక్టోబర్ 21 జనవాహిని న్యూస్):రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డీజీపీ అంజని కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారు తో కలిసి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు, నగదు, బంగారం పట్టివేత, సి- విజల్ యాప్, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, విజయ కుమారి, శ్రీనివాసరావు, నోడల్ అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, రాజకీయ పార్టీల, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై లిఖిత పూర్వక సమాధానం అందించాలని సూచించారు.

ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ యాప్ ద్వారా, ఆఫ్ లైన్ లో వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుంది అనే అంశాలను తెలియజేస్తూ రశీదు తప్పనిసరిగా అందించాలని అన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు 10 లక్షల కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ కు అప్పగించాలని, 10 లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని అన్నారు. సదరు నగదుపై వచ్చే అపీల్ లను సంబంధిత గ్రీవెన్స్ సెల్, ఐటీ అధికారులు పరిశీలించి నిబంధనలు, ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారని అన్నారు.

ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలతో పాటు తప్పనిసరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతి తనీఖీ వీడియో కెమేరాలో రికార్డు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు.

# పోలీసుల త్యాగం మరువలేనిది...

### శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే అభివృద్ధి సాధ్యం
### జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి






వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 21 జనవాహిని న్యూస్):పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి సేవలను గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఏ దేశంలో నైనా శాంతి భద్రతల పరిరక్షణ బాగుంటేనే దేశం అభివృద్ధి తో పాటు, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయని అన్నారు. ప్రస్తుత తరుణంలో పలు దేశాలలో శాంతిభద్రతల సమస్యలు తల ఎత్తుతుంటాయని, మనదేశంలో శాంతిభద్రతలను కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తున్నామన్నారు. ఇందుకు దేశంలో పోలీసుల పాత్ర బలియమైన శక్తి అని అన్నారు. పోలీసు వ్యవస్థ ప్రజల ప్రశాంతత కోసం, తమ ప్రశాంతతను కోల్పోయి కూడా సేవలందిస్తున్నందుకు గర్వించాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల సంరక్షణ కోసం ఇటీవల కాలంలో 189 మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. వారి ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. పోలీసు యూనిఫామ్ కు ప్రత్యేక గౌరవం ఉందని, దేశ రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకునే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖ జిల్లాలోని గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు మంచి సేవలు అందిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం జరగబోవు శాసనసభ ఎన్నికలలో కూడా మంచి సేవలను అందించాలని, విధినిర్వహణతోపాటు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21 న ఇండియా చైనాకు మధ్య సియాచిన్ అనే ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించుకునే దశలో జరిగిన పోరాటంలో పంజాబ్ పోలీసులు విరోచితంగా పోరాడి 21 మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని గుర్తు చేస్తూ, ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరుల దినోత్సవం పది రోజుల పాటు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికి కూడా ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేస్తుంటారని, పోలీసు ఉన్నత అధికారుల నుండి చిన్న స్థాయి అధికారులకు నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ప్రాణ త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. వికారాబాద్ లో కూడా గతంలో మావోయిస్టుల సంచరించే వారిని, వారిని తరిమికొట్టి ప్రశాంత వాతావరణం నెలకొల్పడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన వారిని స్మరించుకోవడం వల్ల ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వారందరికీ స్ఫూర్తిని కలగజేసేందుకు సంస్మరణ దినం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పోలీసులు ఆత్మస్థైర్యంతో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల మాన ప్రాణ ధన రక్షణ కల్పిస్తూ పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అమరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తూ నీ వాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు మురళీధర్, రవీందర్ రెడ్డిలతో పాటు డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ వదిలి- బి ఆర్ ఎస్ లోకి....!


### సిద్ధాంతాల పాతర... నియంతల జాతర
### సీనియర్ నాయకులు పెద్ది అంజయ్య

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 21 జనవాహిని న్యూస్): దసరా పండుగ తర్వాత బీఎస్పీ పార్టీని వదిలి బిఆర్ఎస్ పార్టీలో కలవనున్నట్లు సీనియర్ నాయకులు పెద్ది అంజయ్య విలేకరుల సమావేశంలో తెలియజేశారు బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల కోసం బీఎస్పీ పార్టీలో చేరి క్రియాశీలక పాత్ర పోషించామని అన్నారు పార్టీలో నియంత పోకడలు ఉన్నందున బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నెరవేరయాన్ని నిర్ణయించి పార్టీ నుంచి బయటకు వచ్చినట్లు తెలియజేశారు అభివృద్ధి ఎజెండా లక్ష్యంగా ఉన్న బి ఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వివరించారు వికారాబాద్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కృషి చేస్తున్నారని ఆయనకు బాసటగా ఉండడానికి పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు వికారాబాద్ ప్రాంతం కొంత మేరకు అభివృద్ధి చెందిందని తక్కువ సమయంలో ఇంత అభివృద్ధి చేయడం హర్షనీయమని అన్నారు తక్కువ కాలంలో వికారాబాద్ కు మెడికల్ కాలేజ్ డిగ్రీ కళాశాల ఆయుష్ హాస్పిటల్ బ్రిడ్జి నిర్మాణం వివిధ అభివృద్ధి పనులు మంజూరు చేయించి వెనకబడిన వికారాబాద్ ప్రాంతాన్ని ఇక్కడి నిరుద్యోగ యువత యువకుల కోసం మంచి అవకాశాన్ని కల్పించారని అన్నారు రాజకీయంగా డాక్టర్ మెతుకు ఆనంద్ ఎంతో




మెరుగని చదువుకున్న వ్యక్తిని మరోసారి గెలిపిస్తే ప్రాంతీయ ప్రాంతాలను అభివృద్ధి చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సింలు విజయకుమార్ కృష్ణ తోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు


## వికారాబాద్ అసెంబ్లీ ఎన్నికల కోఆర్డినేటర్ గా రఘుపతి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి( అక్టోబర్ 21 జనవాహిని న్యూస్): రానున్న ఎన్నికల నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రతి అసెంబ్లీకీ ఎలక్షన్ కోఆర్డినేటర్లను నియమించడం జరిగిందిఈ మేరకు వికారాబాద్ అసెంబ్లీ ఎన్నికల కోఆర్డినేటర్ గా చా వ ు ల ఁ ఎ ˊ ు ు వ్ తి రెడ్డినినియమించడం జరిగిందిఈ సందర్బంగా వారికీ నాయకులు శుభాభినందనలు తెలియజేశారు

## చేవెళ్ల బరిలో స్వతంత్ర అభ్యర్థి రవీందర్

– నగరానికి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధి చెందని నియోజకవర్గం. – ఆదరించండి అభివృద్ధి చేస్తా....





వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 21 జనవాహిని న్యూస్): చేవెళ్ల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు నవాబ్ పేట మండలం మేనేపల్లి కలాన్ గ్రామానికి చెందిన రవీందర్ తెలియజేసారు నవాబుపేట మండల కేంద్రంలో గల మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి మహనీయుల ఆశయాలని ముందుకు తీసుకుని వెళుతూ చేవెళ్ల నియోజకవర్గం లో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిల్వనున్నానని అన్నారు గత కొన్ని సంవత్సరాలుగా చేవెళ్ల ప్రాంతం వెనుకబడి ఉందని రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న ఇంకా ఎందుకు అభివృద్ధి చెందలేద లేదని ఆయన ప్రశ్నించారు గ్రామాలు గ్రామాలుగానే మిగిలిపోయాయి నిరుద్యోగం పెరిగి పోయింద అని అన్నారు తరాలు మారుతున్న మార్పు జరగడం లేదు వీటన్నిటిని మార్చాలి అంటే చట్టసభల్లో ప్రశ్నించడానికి నన్ను ఆశీర్వదించి మీ బిడ్డగా పంపాల ఆయన కోరారు స్వార్థ ప్రయోజనాలు వీడి ప్రజలకు సేవ చేస్తే గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు పార్టీలకతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని ప్రజలు దీవిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు త్వరలోనే గడప గడప కట్టి ప్రజల సమస్యలను తెలుసుకొని గెలిస్తే వారి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు

## హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురుతుంది

### మండల అధ్యక్షులు దుద్దెల లక్ష్మీనారాయణ



జనవాహిణి కరీంనగర్ స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- బిజెపి హుస్నాబాద్ నియోజ కవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న చిగురుమామిడి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నుండి బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కోసం పనిచేయాలని బిజెపి అభ్యర్థిని గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజలకు అనేకమైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ నిధులతోని గ్రామపంచాయతీలు నడుస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఎక్కడ కూడా లేవని ఈ సందర్భంగా వారు గుర్తు చేసినారు అందుకనే ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు.

## ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు...



జనవాహిణి కరీంనగర్ స్టాఫ్ రిపోర్టర్ చి ట్యా ల భానుబాబు :- రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున,ఎన్నికల నిబం ధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ తెలిపారు. చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న దృశ్య సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ తో పాటు పోస్ట్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామాల్లో ఎలాంటి కార్యక్రమం చేయా ల న్నా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని,శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై కోరారు.గ్రామాల్లో అక్రమంగా మద్యం క్రయవిక్రయాలు చేపట్టిన సమాచార ఇవ్వాలని,మండలంలోని పలు గ్రామాల్లో మద్యం విక్రయిస్తూ పట్టుబడిన ఐదుగురు పై కేసు నమోదు చేసి,మరికొంతమందిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్టు చెప్పారు.పేకాట ఆడిన,గంజాయి విక్రయాలు జరిగినట్లయితే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

# బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం

## 2)ఉద్యోగులను మోసం చేసిన ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు



అక్టోబర్:22: కడప నగరంలో
రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిల చెల్లింపులో ప్రభుత్వం చూపుతున్న నిరంకుశ మొండివైఖరి దుర్మార్గమని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయు రాష్ట్ర మాజీప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఎస్టియు రాష్ట్ర సంఘ పిలుపు మేరకు కడప కలెక్టరేట్ ఎదుట జిల్లా శాఖ అధ్యక్షుడు పి.రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆక్రందన దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటో తేదీన చెల్లించాల్సిన జీతాలు, పెన్షన్లు ఎప్పుడు పడతాయో కూడా తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడం బాధాకరమన్నారు.

సకాలంలో జీతాలు అందక సగటు వేతనజీవులు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావన్నారు. అదేవిధంగా ప్రతి నెల జీతాలనుండి మినహాయించి పొదుపు చేసుకున్న జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు,ఫైనల్ పేమెంట్ల కోసం ధరఖాస్తు చేసుకుంటే,నెలల తరబడి చెల్లింపులు చేయక పోవడంతో ఉద్యోగులు పొదుపు చేసుకున్న సొమ్ముపై పలు అనుమానాలు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో జీతాలు, పిఆర్సీ, డిఏ తదితర బకాయిలు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు.

సిపియస్ రద్దు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను పరమ పవిత్రమైనదిగా ప్రకటించిన ముఖ్యమంత్రి గారు సిపిఎస్ రద్దుపై ఇచ్చిన మాటను తప్పి మడమ తిప్పి, నిన్న జిపిఎస్ పేరుతో గెజిట్ విడుదల చేయడం దుర్మార్గమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయినపుడు ఆ ప్రభుత్వం రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి గారు గతంలో ప్రకటించారని, మరి ఉద్యోగులకు ఇచ్చిన హామీల విషయంలో ఈ ప్రభుత్వం ఎన్ని సార్లు రాజీనామాలు చేయాల్సి వస్తుందో ఆలోచించాల న్నారు రాజస్థాన్,ఛత్తీస్ గఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్,జార?ండ్ లాంటి రాష్ట్రాలు ఉద్యోగుల పట్ల మానవతా ధృక్పథంతో సిపియస్ ను రద్దు చేసి ఓపియస్ ను అమలు చేస్తే, కేంద్రప్రభుత్వం నిరంకుశ ధోరణితో ఆయా రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు నిలుపుదల చేస్తామని ప్రకటించడం చూస్తుంటే ఉద్యోగులు,ప్రజల సొమ్ము కార్పోరేట్ శక్తులకు పంచి పెట్టడానికి కంకణం కట్టుకున్నట్లు అవగతమవు తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణం సిపియస్ ను రద్దు చేసి ఓపియస్ ను ప్రవేశపెట్టాలే తప్ప జిపియస్ లాంటి ప్రత్యామ్నయాలను అంగీకరించే ప్రసక్తేలేదన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య ఆక్రందన దీక్షకు సంఘీభావం ప్రకటిస్తూ,నూతన విద్యా విధానం, సిబిఎస్ఇ, ఐబి సిలబస్ అని బైజూస్, టోఫెల్ పేరుతో ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు.ప్రభుత్వ సంస్థలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన విద్యారంగంలో సంస్కరణలు చేపట్టేటపుడు సంఘాలతో కానీ,మేధావులతో కానీ ఎలాంటి చర్చలు జరపకుండా చేసిన విలీనప్రక్రియ ఫలితంగా బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రాథమిక విద్యకు దూరమవుతు న్నారన్నారు.

తదనంతరం ఆక్రందన దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు ఈ ఆక్రందన దీక్షల కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలగంగిరెడ్డి, దాదాపీర్, ఇలియాస్ బాషా, బాలరాజు, జిల్లా ప్రధానకార్యదర్శి వై.వెంకటసుబ్బయ్య,సీనియర్ నాయకులు జయరామయ్య, రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి,శీను, చంద్రహాసరెడ్డి,మల్లేశు,ప్రతాప్ రెడ్డి, జిల్లాకార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, విజయభాస్కర్,శివారెడ్డి, గురుప్రసాద్ తదితర జిల్లా ,మండల బాధ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి




అక్టోబర్:22: కడప నగరంలో ఏఐటీయూసీ 104 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి పిలుపునిచ్చారుకడప నగరంలోని చిలకల బావి దగ్గర ఉన్న ఏఐటీయూసీ ఆఫీస్ లో ఏఐటీయూసీ కడప జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ

రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత, కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్లు పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం చాలా దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా 11వ పిఆర్సి లో చట్టబద్ధంగా సిఫారసు చేసిన పిఆర్సి కమిషనర్ సిఫార్సు లను కాదని అధికారుల కమిటీ వేసి 10వ పిఆర్సి లోని ప్రయోజనాలను కూడా రద్దుచేసి ఉద్యోగుల వైపు నడిపించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని వారు అన్నారు. కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మనెంట్ చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు వేల మంది ఉంటే పదివేల మంది మాత్రమే పర్మినెంట్ చేయడం అనేది చాలా దారుణమైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ కూడా పర్మినెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. అక్టోబర్ 31న ఏఐటీయూసీ 104 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని ప్రతి వాడలో ఏఐటీయూసీ జెండాను ఎగరవేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. జిల్లా నాయకుడు శివరాం తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తిన ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండిస్తూ కడప నగరంలో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో శాంతియుత భారీ ర్యాలీ



.:22 :కడప నగరంలోని నవి కోట నుంచి ప్రారంభమైన శాంతియుత ర్యాలీ పాత బస్టాండ్ నాగరాజ్ పేట ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా సెవెన్ రోడ్స్ సర్కిల్ వరకు కొనసాగిన శాంతియుత ర్యాలీ శాంతియుత ర్యాలీలో రెపరెపలాడిన భారతదేశ పాలస్తిన జాతీయ జెండాలు భారత్ పాలిస్తున్నకు మద్దతు ఇవ్వాలంటూ నినాదాలతో ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లిం మత పెద్దలు వామపక్ష ముస్లిం మైనార్టీలు మహిళలు మరియు అన్ని పార్టీల ప్రజాసంఘాలు దాదాపు 20000 మంది ప్రజలు అందరూ కలిసి కుల మతాలకు అతీతంగా పాల్గొన్నారుఈ కార్యక్రమంలో కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనాలో ప్రజలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఇజ్రాయిల్ లాంటి దేశంల కు అమెరికా లాంటి దేశాలు కుమ్ము కయడం తప్పు అని చెప్పి ఈ విషయంపై ప్రపంచ ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకొని ఈ సమస్యను సద్దుమణిగే టట్లు చేయాలని డిమాండ్ చేయడం జరిగినది దాదాపు ఈ దాడులలో 5000 మంది అమాయకమైన ప్రజలు చనిపోయినారు ఇజ్రాయిల్ దాడిలో అతల కుతలం అవుతుందని చెప్పి పాలస్తీ నాకు మన భారతదేశం అండగా నిలవాలని చెప్పి నాయకులందరూ డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ముస్లిం మైనార్టీ సోదరులు మరియు మత పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు మరియుఅన్ని పార్టీల నాయకులు పాల్గొనడం జరిగినది

# ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు



. అక్టోబర్:22:కడప జిల్లా
సిద్ధవటం మండలం భాకరాపేట సమీపాన ఉన్న %ూూూ%11 బెటాలియన్ లో శనివారం అమరవీరుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్ధవటం సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ బెటాలియన్ కమాండెడ్ శ్రీనివాసరావు హాజరయ్యి అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల పేరులను చదివి వినిపించారు దేశంలో శాంతి భద్రతలు కాపాడుతూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం గర్వంగా ఉందని సిద్ధవటం సివిల్ జడ్జ్ శ్రీనివాస కళ్యాణ్ అన్నారు కమాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో విపరీతమైన చలి ఉన్నప్పటికీ దేశం కోసం ప్రజల కోసం రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అశువులు బాసిన అమరవీరుల సేవలు మరిచి పోలేనివి అని అన్నారు వారిని స్మరించుకుంటూ మనం అక్టోబర్21 తేదీన పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ను పునరుద్ధరించాలి

**- పాత పెన్షన్ పాలసీకే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది**

**-కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీగా స్వాగతిస్తున్నాం**




అక్టోబర్:22: కడప నగరంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య వైసిపి ప్రవేశపెట్టిన జిపియస్ (గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్)ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలనీ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారుశనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు జిపిఎస్ తో ఉద్యోగస్తులు సంతృప్తిగా లేరని ఆయన పేర్కొన్నారు అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చాక ఒక మాట చెప్పడం జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు.
ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటను జగన్ రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు.
కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలియజేశారు.పాత పెన్షన్ పాలసీకే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో పాత పెన్షన్ పాలసీ అమల్లో ఉందన్నారు. రాబోయే ఎలక్షన్లలో వైసిపికి ఉద్యోగస్తులు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు.కార్యక్రమంలో కార్మిక నాయకులు రాష్ట్ర కార్యదర్శి పెనుబాల విక్కి, టాక్సీ యూనియన్ నగర అధ్యక్షుడు హబీబుల్లా, రాజశేఖర్,సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్-1బీ ప్రోగ్రాంలో మార్పులు

బైడెన్ సర్కారు ప్రతిపాదనలు

---

వాషింగ్టన్: ఐటీ తదితర కీలక రంగాలకు చెందిన విదేశీ వృత్తి నిపుణులకు అమెరికాలో పని చేసెందుకు వీలు కల్పించే కీలకమైన హెచ్-1బీ వీసా ప్రోగ్రాంలో మార్పుచేర్పులను బైడెన్ సర్కారు ప్రతిపాదించింది.

అర్హత ప్రమాణాలు తదితరాలను మరింత క్రమబద్ధం చేయడం, తద్వారా వీసా ప్రక్రియ సామర్థ్యాన్ని పెంచడం, ఎఫ్-1 స్టూడెంట్లకు, పారిశ్రామికవేత్తలకు, నాన్ ఇమ్మిగ్రెంట్ వర్కర్లకు మెరుగైన పరిస్థితులు కల్పించేందుకు ఈ మార్పులు దోహదపడతాయని చెబుతోంది. సదరు నిబంధనలను సోమవారం విడుదల చేయనున్నారు...
ప్రస్తుత ప్రక్రియలో ఒక దరఖాస్తుదారు తరఫున ఎన్ని ఎక్కువ రిజిస్ట్రేషన్లు నమోదయితే లాటరీలో ఎంపికయ్యే అవకాశాలు అంత పెరుగుతాయి.
? ప్రతిపాదిత విధానంలో ఒకరి తరఫున ఎన్ని రిజిస్ట్రేషన్లు నమోదైనా ఎంపిక ప్రక్రియలో ఒక ఎంట్రీగానే పరిగణిస్తారు.
? తద్వారా కొందరికే ఎక్కువ అడ్వాంటేజీకి బదులు అర్హులందరికీ సమానావకాశం దక్కుతుందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోం ల్యాండ్ సెక్యూరిటీ పేర్కొంది.
? ఈ ప్రతిపాదనలపై అందరూ సలహాలు, సూచనలు, అభిప్రాయాలు వెల్లడించవచ్చని డీహెచ్ఎస్ పేర్కొంది.

# బీజేపీకి సవాలుగా మారిన ఐదు రాష్ట్రాల ఎన్నికలు

బెంగళూరు, అక్టోబర్ 21: ఉత్తర భారత పార్టీ అనే ముద్రను చెరిపేసేలా దక్షిణ భరతంలో ఎదగాలనేది బీజేపీ లక్ష్యం. కానీ ఎంత ప్రయత్నించినా.. అది పూర్తి స్థాయిలో సాధ్యం కావట్లేదు. దక్షిణాదిన అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకను కొద్ది నెలల క్రితమే తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్‌కు చేజార్చుకోవడం కమలం పార్టీకి గట్టి షాకే అని చెప్పాలి. మరికొద్ది నెలల్లో కీలక మైన లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్, రాజస్తాన్‌తో పాటు ఛత్తీ స్‌గఢ్ రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుం టోంది. అధికారంలో ఉన్న మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావం భయం. మరో పెద్ద రాష్ట్రమైన రాజస్తాన్‌లో వసుంధర రాజె తదితర ముఖ్య నేతల మధ్య కీచులాటలు. ఇటు ఛత్తీస్ గఢ్‌లోనూ ఇంటి పోరు. వీటన్నింటినీ ఎదుర్కొం టూ కాంగ్రెస్‌ను సమర్థంగా ఢీకొట్టేందుకు అన్ని మార్గాలనూ కమల దళం అన్వేషిస్తోంది. అందులో భాగంగా ఏ రాష్ట్రంలోనూ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎవరినీ ముంద స్తుగా ప్రకటించకుండా జాగ్రత్త పడుతోంది. తద్వారా ముఖ్య నేతల పరస్పర కుమ్ములాటలను అదు పు చేయడంతో పాటు కీలక సమయంలో వారెవరూ సహాయ నిరాకరణ చేయకుండా చూడవచ్చని భావిస్తోంది. ముందుగ మధ్యప్రదేశ్ విషయానికొస్తే.. ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, రాష్ట్ర బీజేపీ అధ్య క్షుడు వీడీ శర్మ, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సీనియర్ నేత కైలాశ్ విజయ వర్గీయ... ఇలా సీనియర్లంతా తలో వర్గంగా విడిపోయి కుమ్ములాడుకుం టున్నారు. దాంతో కేవలం ప్రధాని నరేంద్ర మోడీ ఛరిష్మానే ప్రధానంగా నమ్ముకుని సాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో చౌహాన్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిం చడం నేతల విభేదాలను చేజేతులా పెంచడమే అవుతుం దని అధిష్టానం నిర్ణయానికి వచ్చింది. పైగా ప్రభుత్వ వ్యతిరేకత దృష్ట్యా చూసుకున్నా అది చేటు చేసేదేనని అభిప్రాయపడుతోంది. అందుకే ముఖ్యమంత్రి అభ్యర్థి మాటెత్తకుండానే ప్రచార పర్వాన్ని ముగించే పనిలో పడింది. ఇక, ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటికీ బీజేపీకి అతి పెద్ద నేతగా మాజీ సీఎం రమణ్‌సింగ్ ఉన్నా ఆయనపైనా పార్టీలో వ్యతిరేకత నానాటికీ పెరుగుతోంది. మాజీ మంత్రి బ్రిజ్‌మోహన్ అగర్వాల్, ఎమ్మెల్యే అజ య్ చందార్కర్, సీనియర్ నేత నంద్‌కుమార్ సాయ్ లాంటివాళ్లు ఆయన నాయకత్వం పట్ల అసం తృప్తి సెగలు కక్కుతున్నారు. అసలే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని నిలబెట్టుకునే అవకాశాలు న్నాయన్న అంచనాల మధ్య ఈ తలనొప్పులు బీజేపీ అధిష్టానాన్ని మరింత చికాకు పెడుతు న్నా యి. అందుకే ఈసారి ముఖ్యమంత్రి అభ్యర్థి అంటూ ఎవరినీ ముందస్తుగా ప్రకటించబోమని బీజేపీ ఛత్తీస్‌గఢ్ ఇన్‌చార్జి దగ్గుబాటి పురందేశ్వరి ఇటీవల రాష్ట్ర పర్యటనలో ప్రకటించారు అలాగే, రాజస్తాన్ కమలదళంలోనూ ఇదే పరిస్థితి.. మాజీ సీఎం వసుంధరా రాజె సింధియాకు, సీని యర్ నేతలు అర్జున్‌రామ్ మేఘ్వాల్ తదితరులకు ఉప్పూ నిప్పుగా ఉంటోంది. సింధియా వర్గపు నేత కైలాశ్ మేఘ్వాల్ తాజాగా అర్జున్‌రామ్‌పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. దాంతో అధిష్టానం ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ పాలిత రాజస్తాన్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్‌పై వ్యతిరేకత పరాకాష్టకు చేరిందన్నది బీజేపీ అధిష్టానం అంచనా వేస్తోంది. అవినీతి, అసమర్థత తదితర కారణాలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఈ పరిస్థితిని పూర్తిగా తమకు అనుకూలంగా మార్చుకోవాలని భావిస్తోంది. తమ నేతల మధ్య పోరు ఇందుకు అడ్డంకిగా మారకూ డదని పట్టుదలగా ఉంది.



అందుకే ఢిల్లీ పెద్దలు నిత్యం రాష్ట్ర నేతలతో సంప్రదింపులు జరుపుతూ వారు కట్టుదాటకుండా చూసే ప్రయత్నాల్లో పడ్డారు. యితే ఇలా సీఎం అభ్యర్థిని ప్రకటించకపోవడం వల్ల వర్గ పోరును అదుపు చేయడం వంటి ప్రయోజనాలు దక్కే మాటెలా ఉన్నా నష్టాలు జరిగే ఆస్కారమూ ఉందన్న భావన వ్యక్తమవుతోంది. బాధ్యతనంతా భుజాలపై వేసుకుని రాష్ట్ర పార్టీ యంత్రాంగం మొత్తాన్నీ ఒక్కతాటిపై నడిపే నాయకుడంటూ లేకపోతే మొదటికే మోసం వచ్చే ప్రమాదముందన్న అభిప్రాయం బీజేపీలోనే కొందరు నేతల్లో వ్యక్తమవుతోంది. కర్ణాటకలో యడ్యూ రప్పను పక్కన పెట్టి అంతా అధిష్టానమే అన్నట్టుగా వ్యవహరించి భంగపడ్డ వైనాన్ని వారు గుర్తు చేస్తున్నారు.

..

## పోలీస్ లేని సమాజాన్ని ఊహించలేం

విజయవాడ,అక్టోబర్21 పోలీసు అమర వీరుల దినోత్సవం. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని,

స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం. అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 64 ఏళ్లు.

## గగన్‌యాన్ టీవీ-డీ1 పరీక్ష వాయిదా



శ్రీహరికోట, అక్టోబర్ 21 గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఇవాళ జరగాల్సిన క్రూ మాడ్యూల్ పరీక్ష వాయిదా పడింది. టీవీ-డీ1 ప్రయోగంలో సాంకేతిక లోపం తలెత్తింది. రాకెట్ ఇంజిన్‌లో ఇగ్నిషన్ లోపం వచ్చినట్లు ఇస్రో వెల్లడించింది. ఇంజిన్ మండకపోవడం వల్ల అనుకున్న సమయానికి గగన్‌యాన్ మాడ్యూల్ పరీక్షను వాయిదా వేశారు. అయితే ఆ పరీక్షను మళ్లీ ఎప్పుడు చేపడుతామన్న దానిపై త్వరలో ప్రకటన చేస్తామని ఇస్రో చైర్మెన్ సోమనాథ్ తెలిపారు. తొలుత వాతావరణం సరిగా లేని కారణంగా టీవీ-డీ1 ప్రయోగాన్ని 8.45 నిమిషాలకు వాయిదా వేశారు. అ యితే ఆటోమెటిక్ లాంచ్ సీక్వెన్స్‌లో లోపం తలెత్తింది. దీంతో ఐదు సెకన్ల ముందు పరీక్షను రద్దు చేశారు. ఇంజిన్ ఇగ్నిషన్ నార్మల్‌గా జరగలేదని సోమనాథ్ వెల్లడించారు. ఎక్కడ పొరపాటు జరిగిం దో పరీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. కానీ వెహికల్ మాత్రం సేఫ్‌గా ఉందని సోమనాథ్ చెప్పారు. ఆటోమెటిక్ లాంచ్ సీక్వెన్స్ ఎందుకు ఆగిందో విశ్లేషించనున్నట్లు ఆయన తెలిపారు. విశ్లేషణ పూర్తి అయిన తర్వాత మళ్లీ ప్రయోగ సమయాన్ని ప్రకటించనున్నట్లు సోమనాథ్ చెప్పారు. ఆటోమెటిక్ సీక్వెన్స్‌లో లోపం ఉన్నట్లు కంప్యూటర్ గుర్తించిందని, దీంతో లాంచింగ్‌ను వాయిదా వేసామన్నారు. తొలుత టీవీ-డీ1 మాడ్యూల్‌ను ఉదయం 8 గంటలకు ప్రయోగించాల్సి ఉంది.
అయితే వాతావరణం సరిగా లేని కారణంగా ఆ ప్రయోగాన్ని 8.45 నిమిషాలకు వాయిదా వేశారు.

## మరాఠా యోధుడు అస్త్రసన్యాసం?

ముంబై, అక్టోబర్ 21): వచ్చే ఏడాది జరిగే సాధారణ ఎన్నికల్లో తాను ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేయనని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశర చేయడానికి పార్టీ కార్యకర్తలతో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను పోటీ చేయాలంటూ పార్టీ వర్గాలు తీవ్ర ఒత్తిడి తెస్తున్నా యని, అయితే తాను 2009 ఎన్నికల్లో పోటీ చేసి నెగ్గిన సోలాపూర్ జిల్లా మధ నియోజకవర్గమే కాదు దేని నుంచి కూడా బరిలోకి దిగనని తెలిపారు.

## బెదిరించి సంతకం చేయించారు: మొయిత్రా

న్యూఢిల్లీ, అక్టోబర్ 21 పార్లమెంట్‌లో ప్రశ్నలు అడగటానికి ముడుపులు తీసుకున్నారని తనపై వచ్చిన ఆరోపణలపై తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రా స్పందించారు. వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీని ప్రధాని కార్యాలయం బెదిరించి, అఫిడవిట్‌పై సంతకం చేయించిందని ఆమె ఆరోపించారు. సీబీఐ కానీ, పార్లమెంటు ఎథిక్స్ కమిటీ కానీ ప్రశ్నిస్తే సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

## భారతత్ చర్యతో లక్షల మంది జీవితాలు దుర్భరం: ట్రూడో



ఒట్టావా, అక్టోబర్ 21: కెనడా దౌత్యవేత్తలకు రక్షణ కల్పించడాన్ని రద్దు చేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం వియన్నా ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించారు. 41 మంది కెనడా దౌత్యవేత్తలపై భారత్ అనుసరించిన వైఖరి ఈ రెండు దేశాల్లోని లక్షలాది మంది జీవితాల్ని దుర్భరం చేస్తున్నదని ట్రూడో ఆవేదన వ్యక్తం చేశారు. భారత్ నుంచి కెనడాకు చెందిన 41 మంది దౌత్యవేత్తలను వెనక్కి పంపిస్తున్నన్నట్టు భారత్ ప్రకటించిన నేపథ్యం లో జస్టిన్ ట్రూడో వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కెనడా దౌత్యవేత్తల అధికారిక హోదాను ఏకపక్షంగా రద్దు చేస్తామని భారత ప్రభుత్వం బెదిరించిందని ఆయన ఆరోపించారు.
భారత్ చర్య కారణంగా కెనడా, భారతదేశంలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రజలు సాధారణ జీవితాన్ని భారత ప్రభుత్వం కష్టతరం చేసిందని ట్రూడో పేర్కొన్నారు. ఇది దౌత్య విధానంలోని ప్రాథమిక సూత్రాల ను ఉల్లంఘించడమేనని అన్నారు. భారత్‌లో ఉంటున్న కెనడియన్ల సంక్షేమంపై తనలో ఆందోళన నెలకొన్నదన్నారు. కాగా, కెనడా ఆరోపణలపై భారత ప్రభుత్వం స్పందించింది.
భారతదేశంలోని కెనడియన్ దౌత్యవేత్తలకు సంబంధించి కెనడా ప్రభుత్వం అక్టోబర్ 19న చేసిన ప్రకటనను గమనిం చామని, ఇరు దేశాల్లోని దౌత్యవేత్తల సంఖ్యలో సమానత్వం గురించి చర్చించామని పేర్కొంది. భారతదేశంలో కెనడా దౌత్యవేత్తల సంఖ్య అధికంగా ఉందని, అందుకే భారతదేశ అంతర్గత వ్యవహారాల్లోనూ కెనడా జోక్యం పెరిగిపోయిందని భారత ప్రభుత్వం ఆరోపించింది.

## ఛత్తీస్‌గఢ్‌లో హోరాహోరీ పోరు





రాయ్‌పూర్, అక్టోబర్ 21 ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, విపక్ష బీజేపీ హోరాహోరీగా పోరాడుతున్నాయి. మళ్లీ నెగ్గాలన్న కృతనిశ్చయంతో ఉన్న కాంగ్రెస్ వ్యూహాలకు ప దును పెడుతోంది. గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ము ఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌కు ఉన్న జనాదరణెళి తమ పార్టీని మళ్లీ గెలిపిస్తుందని కాంగ్రెస్ నేతలు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. కంచుకోట ఛత్తీస్‌గఢ్ తమ చేజారిపోయే ప్రసక్తే లేదని అంటు న్నారు. మరోవైపు రాష్ట్రంలో ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ అధికార పీఠం దక్కించుకోవాలన్న పట్టుద లతో బీజేపీ నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. భూపేశ్ బఘేల్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్ర హంతో ఉన్నారని, వారంతా తమనే ఆదరిస్తారని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రచారం హోరెత్తి స్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీతో సహా ఇతర చిన్నాచితక పార్టీలు సైతం అదృష్టం పరీక్షిం చుకుంటున్నాయి. రాష్ట్రంలో 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. కొన్ని సీట్లయినా గెలుచుకొని కింగ్‌మే కర్ కావాలని చిన్న పార్టీలు ఆరాటపడుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్‌కు 15 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత 2018లో అధికారం లభించింది. విపక్ష బీజేపీ మొదట్లో బలహీనంగా ఉన్నట్లు కనిపించినా ఎన్నికలు సమీపించేకొద్దీ బలం పుంజుకుం టోంది. అధికార కాంగ్రెస్‌కు సవాలు విసురుతోంది. ప్రభుత్వ పథకాల అమల్లో అవినీతి, కుంభకో ణాలు, బుజ్జగింపు రాజకీయాలు, మత మారి?పడులను ప్రధానంగా తెరపైకి తీసుకొస్తూ బఘేల్ ప్రభుత్వాన్ని ఇరుకునపెడుతోంది.
అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా విజయం సాధిస్తుందని ఏడాది క్రితం వరకూ బల్లగుద్ది మరీ చెప్పిన విశ్లేషకులు ఇప్పుడు ఆ సాహసం చేయలేకపోతున్నారు. బీజేపీకి విజయావకాశాలు మెరుగ య్యాయని పరోక్షంగా అంగీకరిస్తున్నారు. బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచార వ్యూహం మార్చారు. కాంగ్రెస్ అవినీతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. మరీ ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌పై ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించారు. మోడీ గత మూడు నెలల్లో నాలుగు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. అమిత్ షా తరచుగా ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చోటుచేసుకున్న అవినీతిని ఎండగడుతున్నారు.
తాము అధికారంలోకి రాగానే బఘేల్ ప్రభుత్వ అవినీతిపై విచారణ జరిపిస్తా మని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. రాష్ట్ర బీజేపీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించి, గెలుపు దిశగా నడిపించడానికి మోదీ, షా ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ ÷ూష్ట్రంలో ప్రధానంగా పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుంది. గత ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఈ ఎన్నికల్లో కొన్ని సీట్లు గెలిచి, అసెంబ్లీలో అడుగు పెడతా మని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. అసెంబ్లీలో తమ ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉంటుంద ని చెబుతున్నారు. ఎన్నికల్లో సర్వ ఆదివాసీ పార్టీ, గోండ్వానా గణతంత్ర పార్టీ కూడా పోటీ పడుతు న్నాయి. రాష్ట్ర జనాభాలో 32 శాత మంది గిరిజనులు ఉన్నారు. వారి ఓట్లపై అన్ని పార్టీలు ఆశలు పెట్టుకున్నాయి.

## ఏపీ ప్రజల గూడు గోడు తీరేదెన్నడో...!

ఆంధ్రప్రదేశ్ ÷ూష్ట్రంలో ఇళ్ళ సమస్య తీవ్రంగా ఉన్నది. పేదలకు మాత్రమే కాదు. మధ్యతరగతి ప్రజలకు కూడా ఇంటి నిర్మాణం అనేది తీవ్ర సమస్యగా మారింది. ముఖ్యంగా భూముల రేట్లు విపరీ తంగా పెరగటంతో ఈ సమస్య తీవ్ర రూపం దాల్చింది. 2018 నాటికి ఆంధ్ర ప్రదేశ్ పట్టణాలలో సొంత ఇళ్ళు గల వారు 43.3 శాతం, అద్దెకు వుండేవారు 49.9 శాతం, ఇతరులు 6.8 శాతం ఉన్నా రు. కాబట్టి రాష్ట్రంలో దాదాపు సగం కుటుంబాలకు సొంత ఇళ్ళు లేదని అర్థమవుతోంది. పట్టణా లలో 36,54,000 కుటుంబాలు ఉన్నాయి. దీని ప్రకారం చూసినా 18,23,346 కుటుంబాలకు సొంత ఇళ్లు లేవు. వీరందరికీ గృహాలు నిర్మించాలంటే రాష్ట్రంలో 18,23,346 ఇళ్లు కావాలి. కాని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పిఎంఎవై-యు) పథకం కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూ రు చేసిన ఇళు ్ల16,84,502. అందులో నిర్మించ తలపెట్టినవి 13,92,855. నిర్మించ తలపెట్టిన గృహాల కుగాను కేంద్ర ప్రభుత్వం మొదటి కిస్తీగా రూ. 4032 కోట్లు విడుదల చేస్తే అందులో రాష్ట్ర ప్రభు త్వం రూ. 2556 కోట్లు విడుదల చేసి మిగిలిన రూ. 1476 కోట్లు దారి మళ్ళించిందని, ఈ రూ. 1476 కోట్లుతో బాటుగా రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 885 కోట్లు తక్షణమే విడుదల చేయాలని పిఎంఎవై అధికారులు కోరినట్లుగా 'మింట్' పత్రిక గత నెలలో తెలియజేసింది. ఇవి ఎప్పటికి పూర్తవుతాయో చూడాల్సిందే. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో 21.76 లక్షల ఇళ్ళ నిర్మాణాలు చేపట్టామని, అందులో 7.43 లక్షల ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేశామని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇటీవల సామర్ల కోట సభలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసిందే 16,84,502 అయితే, అందు లో నిర్మించ తలపెట్టినవే 13,92,855. అయితే రాష్ట్రంలో 21.76 లక్షల ఇళ్ళు నిర్మాణాలు చేపట్టా మని చెప్పటం ఆలోచించాల్సిన విషయమే. కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకన్నా సుమారు 4.92 లక్షల ఇళ్ళు అదనంగా నిర్మిస్తున్నట్లుగా ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా నిర్మించే ఈ ఇళ్ల ఖర్చును కేవలం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదా అన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెప్పాలి. సీఎం ప్రకటించినట్లుగా 21.76 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయి, లబ్దిదారులకు అందిస్తే రాష్ట్రంలో అందరికీ సొంత ఇళ్లు లభిస్తాయి. అయితే ఈ ఇళ్ళ నిర్మాణం కేవలం పేదలకు ఉద్దేశించినది మాత్ర మే. రాష్ట్రంలో అన్ని పట్టణాలలో మధ్యతరగతి వారు అద్దెకు ఉంటున్నారు. మధ్యతరగతి వారికి ఇళ్లు నిర్మించటం లేదు. గతంలో హౌసింగ్ బోర్డు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు గృహ నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టినప్పుడు అల్పాదాయ వర్గాలకు ఎల్‌ఐజి పేరుతో, మధ్య ఆదాయ వర్గాల వారికి ఎమ్ఐజి పేరుతో, అధిక ఆదాయ వర్గాలకు హెచ్ఐజి పేరుతో స్థలాలు కేటాయించటం, ఇళ్ళు నిర్మించేవి. కానీ ఇప్పుడు మధ్య ఆదాయ వర్గాల వారికి, అధిక ఆదాయ వర్గాల వారికి ఇళ్ళు లేదా ఇళ్ళ స్థలాలు కేటాయించటం లేదు. రియల్ ఎస్టేట్ విపరీతంగా పెరగటంతో మధ్యతరగతి వర్గం స్థలం కొని ఇళ్ళు నిర్మించుకోలేక అపార్టుమెంట్లు కొనుక్కుంటున్నారు. వాటి ధరలు కూడా విపరీతంగా పెరగటంతో పట్టణాల శివారు ప్రాంతాలలో నిర్మించే అపార్టుమెంట్లు తక్కువ ధరకు దొరుకుతాయని శివారు ప్రాంతాల వైపు వెళ్తున్నారు. కొంత మందికి అవి కూడా అందుబాటులో ఉండటంలేదు. నేడు మధ్యతరగతి వారు కారు కొనగలరు. కాని, స్థలం కొని ఇల్లు నిర్మించుకొనే పరిస్థితి లేకుండా పోయింది. ఇల్లు ఎలా ఉండాలి అనే అంశంపై అనేక కేసులలో సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది.

## మాటలు తెచ్చిన తంటా.. విడిపోతున్న ప్రధాని జంట



÷రిళిమ్, అక్టోబర్ 21 మాటలు మంటలు పుట్టిస్తాయంటారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని (46) కాపురంలోనూ నిజంగానే మాటలు మంటలు పుట్టించాయి. తన జీవిత భాగస్వామి ఆంద్రియా గియాంబ్రునో (41)తో విడిపోతున్నట్లు, పదేళ్ల తమ అనుబంధం ముగిసిందని ప్రకటిం చారు. గియాంబ్రునో చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలే ఈ బంధం బీటలు వారడానికి కారణమై నట్లు తెలుస్తోంది. 'కొంతకాలంగా మేం ప్రయాణించే దారులు మారాయి. ఆ విషయాన్ని గుర్తించే సమ యం ఆసన్నమైంది' అంటూ మెలోని సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. కాగా ఈ జంటకు ఒక కుమా ర్తె ఉంది. ఇటలీలో వెలుగుచూసిన సామూహిక అత్యాచార ఘటనల గురించి కొద్దినెలల క్రితం గియాంబ్రునో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఓ మీడియా ఛానల్‌తో ఆయన మాట్లాడుతూ.. 'మీరు సరదాగా గడిపేందుకు వెళ్లినప్పుడు తాగుతారు. అప్పుడు అతిగా మద్యం తాగకుండా ఉంటే.. ఇబ్బందుల్లో పడరు. అత్యాచారాన్ని నివారించాలంటే.. మీరు స్పృహ కోల్పోకుండా ఉండాలి' అంటూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో.. 'మద్యం తాగేందుకు, డ్రగ్స్ కోసం యువత బయటకు వెళ్లొద్దని చెప్పడమే నా ఉద్దేశం. బయట చెడువ్యక్తుల నుంచి తప్పించుకునేందుకు జాగ్రత్తగా ఉండాలని సూచించాను' అని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. ఇటీవలి కాలంలో మహిళా ఉద్యోగులను ఉద్దేశించి కూడా ఆయన అసభ్యకరమైన భాష వాడిన రికార్డింగులు వెలుగులోకి వచ్చాయి. తన జీవిత భాగస్వామి ప్రవర్తనతో తనపై ఒక అంచనా కు రావొద్దని, ఆయన ప్రవర్తనపై ఇక భవిష్యత్తులో తాను ఎలాంటి సమాధానాలు ఇవ్వబోనని దీనిపై జార్జియా స్పష్టం చేశారు. గత ఏడాది బ్రదర్స్ ఆఫ్ ఇటలీ పార్టీ తరఫున విజయం సాధించి ఇటలీకి తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించడం ద్వారా జార్జియా మెలోనీ చరిత్ర సృష్టించారు.

## భారీ వర్ష సూచన..


### ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణ శాఖ

శుక్రవారం అర్ధరాత్రి ఫ్రెంచ్ కరేబియన్ ద్వీపం గ్వాడెలోప్‌లో తుఫాను కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించింది. హరికేన్ శనివారం పగటిపూట గ్వాడెలోప్ ద్వీపసమూహం సమీపంలో లేదా దాని మీదుగా వెళుతుందని అలానే దీని మార్గం రాత్రి సమయంలో సమీపంలోని సెయింట్-మార్టిన్ మరియు సెయింట్-బార్తెలెమీ దీవుల నుండి దూరం వెళ్లే అవకాశం ఉందని ఫ్రెంచ్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.దీని కారణంగా భారీ వర్షపాతంతో పాటుగా బలమైన గాలులు వీస్తాయని సూచించింది. గంటకు 120 కిలోమీటర్లు నుండి 148 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని ఫ్రెంచ్ వాతావరణ సూచన మేటియో-ఫ్రాన్స్ అంచనా వేసింది. కాగా ఈ తుఫానుకు టామీ హరికేన్ అనే పేరు పెట్టారు.

# సంపాదకీయం

## సెటిలర్ల ఓట్ల పేరిట రాజకీయ వ్యాపారం !

ఎపి విడిపోయిన తరవాత తెలంగాణలో ఆంధ్రా సెటిలర్లు కొంత ఆందోళనకు గురైన విషయం వాస్తవం. మిగతా రాష్ట్రాల ప్రజల్లో ఇలాంటి భయాందోళన ఎప్పుడూ లేదు. కానీ తెలంగాణ ఉద్యమ సమయం నుంచే ఆంధ్రా సెటిలర్లలో ఓ రకమైన ఆందోళన కొనసాగుతూ వచ్చింది. అయితే తెలంగాణ విడివడ్డాక ఈ పదేళ్లలో వారు ఏనాడు కూడా తాము సెటిలర్లమనే భావన వ్యక్త పరచలేదు. ఇతర ప్రాంతాల వారు ఇక్కడ స్థిరపడ్డట్లుగానే వారూ స్థిరపడ్డారు. వారు తెలంగాణలో భాగమైపోయారు. ఎంతగా అంటే ఉమ్మడి ఎపి కన్నా.. విడివడ్డ తెలంగాణలోనే వారు సంతోషంగాను..భయరహితంగానూ ఉన్నారు. హైదరాబాద్ తమదే అన్నంత బంధంతో వారు పెనవేసుకుని పోయారు. ఈ క్రమంలో ఇప్పుడు సెటిలర్లు అన్న పదానికి తెలంగాణలో అర్థం లేదు..అలాగే అలాంటి పదప్రయోగం కూడ ఎక్కడా జరగడం లేదు. ఓ రకంగా ప్రభుత్వం పరంగా కావచ్చు..రాజకీయపరంగా కావచ్చు..వారికి దక్కిన హామీగా చూడాలి. అలాగే వారు కూడా ఏనాడూ తాము విడిపోయామన్న బాధను కూడా ఎక్కడా వ్యక్త పరచడం లేదు. తమకు రెండు రాష్ట్రాలు ఒక్కటే అన్న భావనలో ఉన్నారు.



ఇది కూడా ఓ మంచి పరిణమాంగా చూడాలి. ఈ క్రమంలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వారు స్వేచ్ఛగా ఓటు వేశారు. ఇప్పుడు కూడా అలాంటి వాతావరణంలోనే ఉన్నారు. కానీ ఇటీవలి ఘటనలు మరోమారు వారిని ఆందోళనకు గురిచేసేవిగా మారాయి. చంద్రబాబు స్కిల్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన తరవాత వస్తున్న ఎన్నికలు కావడంతో కొందరు పనిగట్టుకుని వారి మనోభావం ఇది.. అన్న రీతిలో విశ్లేషణలు చేస్తున్నారు. కొన్ని పత్రికలు, మీడియా సంస్థలు పనిగట్టుకుని ఇలాంటి పిచ్చికూతలు కూస్తున్నాయి. నిజానికి వారు ఇలాంటి ఆలోచనలేవీ చేయడం లేదు. చంద్రబాబు అరెస్ట్‌కు ఓటింగ్‌కు లంకెపెట్టాలని అనుకోవడం లేదు. సాఫీగా సాగుతున్న వారి జీవితాల్లో కొందరు వంకరగా చూస్తున్న తీరే ఆందోళన కలిగిస్తోంది. విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపార అవసరాల నిమిత్తం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటువారు ఇటు..ఇటు వారు అటు అన్నట్లుగా వెళ్లారు. ఆంధ్రాకు చెందిన లక్షలాది మంది తెలంగాణ రాష్ట్రంలో అనేక దశాబ్దాల క్రితమే స్థిరపడ్డారు. ఇక్కడే ఇళ్లు కట్టుకుని, పొలాలు కొనుక్కుని, వ్యాపారలు పెట్టుకుని స్థిరపడ్డారు. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోనే ఇరవై లక్షలకు పైగా ఆంధ్రా ప్రాంతానికి చెందిన జనాభా ఉన్నట్లు గణాంకాలు తెలియ చేస్తున్నాయి. అదే విధంగా నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలతో పాటూ ఇతర తెలంగాణ జిల్లాల్లో పది లక్షల వరకు ఆంధ్రులు స్థిరపడినట్లు అవే గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీరంతా సెటిలర్లుగా ముద్ర పడినా ఏనాడు ప్రాంతవాసులుగా జగడాలకు దిగిన దాఖలాలు లేవు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో తెలంగాణలో స్థిరపడిన ఆంధ్రులు అందరూ వారి స్వరాష్ట్రానికి వెళ్ళిపోతారని అనేక వార్తలు షికారు చేశాయి. కానీ అలాంటిదేమీ జరక్కపోగా, అనేకులు మళ్లీ వచ్చి హైదరాబాద్‌లో కొత్తగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇక్కడ రియల్ వ్యాపారంలో వారిదే పైచేయికూడా. కేవలం హైదరాబాద్‌లోని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు విభజన కారణంగా మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లారు. అమరావతికి మంచి ఊపు ఉంటుందన్న భావనలో కొద్ది మంది స్థిరాస్తి వ్యాపారులు, చిన్న, మధ్య తరహా వ్యాపారవేత్తలు అక్కడికి వెళ్ళడం జరిగింది. అలా హైదరాబాద్ నుంచి వెళ్ళిన వ్యాపార వేత్తలు అక్కడ ఎక్కువకాలం మనుగడ సాగించలేక తిరిగి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారన్నది కూడా అంతే వాస్తవం. ఈ పరిణామానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు కావచ్చు..తెలంగాణలో ఉన్న అవకాశాలు కూడా కావచ్చని గుర్తించక తప్పదు. ఇందులో కుల రాజకీయ పరిణామాలు కూడా ఉన్నాయి. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో స్థిరపడిన ఆంధ్రులు అందరూ ఎటువంటి ఆటంకాలు లేకుండా సుహృద్భావ వాతావరణంలో తమ జీవనయానం కొనసాగిస్తున్నారు. ప్రశాంతంగా తమ పనితాము చేసుకుంటూ పోతున్న తెలంగాణ ఆంధ్రులను రాజకీయాలలోకి లాగి వారి ఓట్లను తమ ఖాతాలో వేసుకునేందుకు రాజకీయ పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో తప్పులేదు. కానీ చంద్రబాబు అరెస్ట్‌కు దీనికి లంకె పెట్టి వారిని టిడిపికి నిఖార్సయిన మద్దుతుదారులుగా చిత్రీకరించడమే సరికాదు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ సందర్భంగా కొంత మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ ప్రాంతంలో వేలాదిగా ఒకచోట చేరి నిరసన వ్యక్తం చేశారు. ఐటి ఉద్యోగుల నిరసనలు హైటెక్ సిటీ ప్రాంతానికి పరిమితం అయ్యాయి. ఇదంతా చంద్రబాబు మీద ఉన్న అభిమానంతో చేసిందే కావచ్చు. కానీ ఇక్కడ స్థిరపడ్డవారిని కేవలం టిడిపికి చెందినవారుగా చూపుతూ ఓట్లవేట పెట్టడం సరికాదు. ఎందుకంటే వారు తమకు నచ్చినవారికి ఓటేసుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో రాష్ట్రం అంతా ఉద్యమాలు చేసినా ఎక్కడా ఆంధ్రాప్రాంత వారి భద్రతకు ఎలాంటి భంగం వాటిల్లలేదు.

# రాహుల్ రాకతో తెలంగాణలో రాజకీయ కాక

- బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలు..ఆరోపణలు
- రాహుల్ ప్రసంగాలతో బిఆర్ఎస్‌కు సెగ
- ఎదురుదాడితో ఆరోపణలను ఖండించిన నేతలు
- కాంగ్రెస్ శ్రేణుల్లో నయా జోష్

హైదరాబాద్,అక్టోబర్21: రాష్ట్రంలో రాహుల్ రాక రాజకీయ కాక రేపింది. అదే సందర్భంలో బిఆర్ఎస్‌కు రాజకీయ సెగా తగిలింది. దీంతో రాహుల్ ఆరోపణలను తిప్పికొట్టే పనిలో బిఆర్ఎస్ నేతలు తలమునకలయ్యారు. రాహుల్‌ది వారసత్వం కాదా అంటూ ఎదురుదాడికి దిగారు. తెలంగాణ ఊరికే ఇవ్వలేదని కెసిఆర్ కూడా అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు దొరల తెలంగాణకు, ప్రజా తెలంగాణకు మధ్య జరుగుతున్న ఎన్నికలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ములుగు, కరీంగనర్, నిజామాబాద్ జిల్లాల్లో జరిగిన సభల్లో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. పలుసభల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలపై ఆయన విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రజల సొమ్మును కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో శాండ్, ల్యాండ్, మైన్ ఏ దందాలో చూసినా కేసీఆర్ కుటుంబం దోపిడీ కనిపిస్తుందని చెప్పారు. తాను అబద్ధపు వాగ్దానాలు చేయడానికి ఇక్కడకు రాలేదని కూడా రాహుల్ ల్లడించారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని మాట ఇవ్వడానికి తెలంగాణకు వచ్చినట్లు చెప్పారు. రాజస్థాన్, ఛత్తీస్ గడ్, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసి చూపించామని ప్రజలకు నమ్మబలికారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని కూడా స్పష్టం చేశారు. మొత్తంగా రాహుల్ వ్యాఖ్యలు దుమారం రేపాయి. రాహుల్ లక్ష్యంగా బిఆర్ఎస్ నేతలు కెసిఆర్, కెటిఆర్,హరీష్ రావులతో పాటు కవిత, ఇంతర మంత్రులు తదితర స్థాయి నేతలు దుయ్యబట్టారు. అయితే రాహుల్ వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో మాత్రం జోష్ నింపింది. తమకు బాగా కలిసి వస్తోందని ఆనందపడిపోతోంది. అధికారం దక్కడమే తరువాయి అన్న రీతిలో సంతోషంగా ఉంది. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ నెలా మహిళలకు రూ. 2500 అందిస్తామని రాహుల్ మహిళలను ఆకట్టుకునేలా చెప్పారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ.15వేలు అందిస్తామని రైతులను ఆకట్టుకునేలా చెప్పారు. పసుపు రైతులకు క్వింటాకు రూ.12వేలు ధర కల్పిస్తామని స్పష్టం చేశారు. గృహజ్యోతి ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు. కేసీఆర్ మీ నుంచి దోచుకున్న డబ్బును సంక్షేమం రూపంలో మళ్లీ మీకే పంచుతామన్నారు. తెలంగాణలో దొరలపాలనను సాగనంపి... ప్రజా తెలంగాణను ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలతో తనకు ఉన్న అనుబంధం రాజకీయ అనుబంధం కాదని, కుటుంబ అనుబంధం అని స్పష్టం చేశారు. నెహ్రూ, ఇందిరమ్మ నాటి నుంచి ఈ బంధం కొనసాగుతోందని చెప్పారు. మొత్తంగా కాంగ్రెస్ ఉచిత హామీలను గుప్పిస్తూనే సెంటిమెంట్‌ను రగిల్చారు. ఇది నిజంగా బిఆర్ఎస్‌కు దెబ్బలాంటిదే. కర్నాటకలో కూడా ఇలాంటి హామీలకు అక్కడి ప్రజలు బుట్టలో పడ్డారు. బిజెపిని ఓడించి కాంగ్రెస్‌ను గద్దెనెక్కించారు. ఇకపోతే ఎంఐఎంను కూడా రాహుల్ టార్గెట్ చేశారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం ఒక్కేటనని అన్నారు. మహారాష్ట్ర, అస్సాం, రాజస్థాన్ లల్లో కాంగ్రెస్ ఎక్కడ బీజేపీ తో యుద్ధం చేస్తే అక్కడ ఎంఐఎం అభ్యర్థులను పోటీకి దింపుతోందని రాహుల్ వ్యాఖ్యానించారు. బీజేపీతో పోరాడుతు న్నందుకు తనపై కేసులు పెట్టారని చెప్పారు. అంతేకాకుండా లోక్‌సభ సభ్యత్వం రద్దు చేశారన్నారు. ఎంపీగా తనకు కేటాయించిన ఇల్లును కూడా లేకుండా చేసేందుకు కుట్రలు పన్నారని ఆరోపించారు. తనకు ఇల్లు లేకుండా చేయగలిగారేమో కానీ కోట్లాది భారతీయుల హృదయాల నుంచి బయటకు పంపలేరని ప్రజల్లో సానుభూతి పొందేలా మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని వెల్లడించారు. ప్రత్యేక తెలంగాణలో ప్రజల గొంతు వినిపిస్తుందనుకున్నాం కానీ దొరల పాలన సాగుతోందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ప్రజల రాజ్యం నడవాలని సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని, సోనియమ్మ ఆకాంక్ష దొరల తెలంగాణ కాదని చెప్పారు. మొత్తంగా కాంగ్రెస్‌లో జోష్ నింపితే బిఆర్ఎస్‌లో మాత్రం సెగపుట్టించింది. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపడుతూ ఎదురుదాడికి దిగారు. తెలంగాణ ఒకే కుటుంబం చేతిలో బందీ అయిందని చెప్పడం, కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించడంపై ఎదురుదాడి చేశారు. పనిలో పనిగా రాహుల్ స్థానిక ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు కూడా చేశారు.



రాహుల్ శుక్రవారరం ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో పర్యటించారు. విజయ భేరి బస్సు యాత్రలో భాగంగా జగిత్యా ల బస్టాండ్ చౌరస్తా; మోర్తాడ్, ఆర్మూర్‌ల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌ల్లో పాల్గొన్నారు. టీ కొట్టు వద్ద, రోడ్డుపక్కన దోశలు వేసే బండి వద్ద ఆగి అక్కడి ప్రజలతోనూ, రైతులతోనూ మాట్లాడారు. ఆయా సందర్భా ల్లో రాహుల్ మాట్లాడుతూ.. దేశమే ఒక కుటుంబంగా ప్రజల కోసం పనిచేస్తు న్నామని, తెలంగాణ ప్రజలు ఎప్పుడూ తమ కుటుంబానికి అండగా ఉన్నారని చెప్పారు. మోర్తాడ్ నుంచి ఆర్మూర్ వెళ్లే దారిలో పడగల్ వద్ద ఓ టీ కొట్టు వద్ద ఆగిన రాహుల్ గాంధీ టీ అమ్ముకుం టున్న వృద్ధురాలి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీకొట్టు యజమాని కుటుంబంలోని చిన్నారులతో సరదాగా సంభాషించారు. వారికి చాక్లెట్లు పంచారు.

# కామారెడ్డి ముచ్చటపై గజ్వేల్లో సర్వత్రా చర్చ

**ఎందుకు అక్కడ పోటీ చేస్తున్నారో చెప్పని కెసిఆర్**

**ఆనాటి సిఎంలు నియంతలయితే..మరి కెసిఆర్ అంటూ విసుర్లు**

హైదరాబాద్,అక్టోబర్21 గజ్వేల్‌ను వీడేది లేదంటూనే..కామారెడ్డిలో ఎందుకు పోటీ చేస్తున్నారో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ స్పష్టత ఇవ్వలేకపోయారు. అలాగే గజ్వేల్ ప్రజలను కలువలేకపోయానని ఒప్పుకున్నరు. పేరుకే ఎమ్మెల్యే అయినా ఇక్కడి వారిని కలవలేకపోవడం బాధగా ఉందని చెప్పడం చూస్తుంటే..కెసిఆర్ ఆత్మరక్షణలో పడ్డారా అన్న భావన వస్తోంది. గజ్వేల్ నేతలతో ముచ్చటించినా కామారెడ్డి విషయంలో మాత్రం సందేహాలను పెంచారు. అయితే వారిని ఆకట్టుకునేలా త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. 95 నుంచి 105 స్థానాల్లో గెలుస్తున్నాం.. అందులో డౌటే లేదని కేసీఆర్ తేల్చిచెప్పారు. కామారెడ్డికి పోతా అని మొదలు పెట్టినవ్ నీ సంగతి ఏందని జహంగీర్ బాయ్ అడిగిండు. దానికి ఓ కారణం ఉంది. గజ్వేల్‌లో ఇళ్లు, భూమి పెట్టుకుని నేనెందుకు అక్కడికి పోతా అని చెప్పాను. నేను ఇక్కడే ఉంటా.. నీవేం రంది పడకు అని చెప్పాను. గజ్వేల్‌లో ఎవరు గెలుస్తరో.. వానిదే రాష్ట్రంలో గవర్నమెంట్ వస్తదని చెప్పిండు. ఇది వెనుకటి నుంచి ఉన్నది కాబట్టి కచ్చితంగా నువ్వు ఇక్కడనే ఉండాలని చెప్పిండు. నేను పోతలేను.. అపోహ పడకు అని చెప్పిన అని కేసీఆర్ తెలిపారు ఇలా చెబుతూనే మరి కామారెడ్డిలో పోటీ ఎందుకు చ ఏస్తున్నారో..ఎందుకు చేయాల్సి వచ్చిందో వివరణ ఇవ్వలేక పోయారు. ఇకముందు నెలలో ఒకరోజు మీకు కేటాయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఎంత మెజార్టీ తెస్తరు అనేది మీ దయ అంటూనే.. ప్రజలకు మనమేందో తెలిసిపోయింది. కొత్తగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఒక లెవల్‌కు వచ్చాం. ఈ టర్మ్‌లో మిగతావన్నీ చేసి పెడుతాం అంటూ వారిని ఊరడించేలా మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో తిరిగేటప్పుడు ఒక బాధ ఉంటది.. ఎందుకంటే.. నాకున్న బాధ్యతను, బరువును బట్టి.. నాకు ఒకటే ఒక మిస్సింగ్ ఏముంటది అంటే.. పేరుకు ఎమ్మెల్యేను కానీ ప్రజలకు కనబడను. అదో పెద్ద సమస్య. అందులో మధ్యలో కరోనా ఆగం చేసింది. వచ్చే టర్మ్‌లో ప్రతి నెలలో ఒకరోజు నియోజకవర్గానికి కేటాయించి, ముఖ్య కార్యకర్తలతో కలిసి అభివృద్ధిపై చర్చిస్తాను. అన్ని రంగాల్లో రాష్ట్రానికే తలమానికంగా ఉండేలా గజ్వేల్‌ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని కేసీఆర్ స్పష్టం చేశారు. నిజంగానే ఇక్కడి ప్రజలను కలవలేనంతగా కెసిఆర్ బిజీగా ఉన్నారా అన్నది ఇప్పుడు నియోజకవర్గ ప్రజల్లో చర్చ సాగుతోంది. నిరంతరంగా వ్యవసయాక్షేత్రంలో ఉంటున్నా..ఏ ఒక్కరోజు కూడా స్థానిక ప్రజలను కలుసుకోలేదు. అంతా హరీష్ రావు, వంటేరు ప్రతాపరెడ్డిలే చూస్తున్నారు. ఇకపోతే ఆ÷ూడు ఎన్నికలు రాగానే.. రాయలసీమ, ఉత్తరాంధ్రకు టికెట్లు ముందు ఇచ్చేవారని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ దగ్గర ఉంటదనే నెపంతో లాస్ట్‌కు ఇచ్చేవారు. ఓ ఎలక్షన్ల మా నాన్న చనిపోతే నేను టికెట్ కోసం పోలేదు. అప్పుడు ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు. మీ టికెట్ ఫైనల్ అయిందంట.. వచ్చి ఫారాలు తీసుకొని వెళ్లమని ఫోన్ కాల్ వచ్చిందని డీఎస్పీ వచ్చి నాకు చెప్పిండు. తెల్లారగానే హైదరాబాద్ వచ్చాను.. నాచారం స్టూడియోలో ఫారాలు ఇస్తున్నారంటే అక్కడికి వెళ్లాను. అక్కడ అందరు తెలంగాణ వారే ఉన్నారు. రాష్ట్ర స్థాయి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు. దేవుడి మెట్ల వద్ద బిచ్చగాళ్లు కూర్చున్నట్టు కూర్చున్నరు. చాలా బాధ కలిగింది. ఇది ఏం పద్ధతి అని.. టెంటు వేసి నాలుగు కుర్చీలు వస్తే.. సరిపోయేది కదా అని అనుకున్నాను. సేం బిచ్చగాళ్ల సీనే కనిపిందని కేసీఆర్ తెలిపారు. నిజంగానే ఇప్పుడు కూడా అదే సీన్ ఉందని అంటున్నారు. కెసిఆర్ వద్దకు వెళ్లలేమని, ఆయన మావద్దకు రాలేదని అంటున్నారు. ఆనాటికీ నేటికీ పరిస్తితిలో మార్పు లేదని కెసిఆర్ చెప్పకనే చెప్పారు. అనేక అవరోధాలు అధిగమించి, పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకున్నాం. మీ అందరితో మనవి చేసేది ఒక్కటే.. గజ్వేల్ అభివృద్ధి అయింది అంటే అయింత ముఖం కొడుతది.. దిష్టి కొడుతది మనకు. కావాల్సింది చాలా ఉంది.. జరగాల్సి ఇంకా ఉంది. ఎందుకంటే రాజకీయ నాయకులు ఎప్పుడు కూడా రిలాక్స్ కావొద్దు. ఇంకేం కావాలో ఆలోచించాలి తప్ప.. అయినదాంతో సంతృప్తి పడొద్దు. సాధించిన దానితో సంతృప్తి పడి సంబురాలు చేసుకోవడం కాదు.. భవిష్యత్‌ను ఇంకా మార్గనిర్దేశనం చేసుకోవాలి. ఇంకేం చేయాలో ఆలోచించాలి. జరిగింది మీ కండ్ల ముందే ఉంది డబ్బా కొట్టుకోవాల్సిన అవసరం లేదు అని కేసీఆర్ వారితో పేర్కొన్నారు. మొత్తంగా కెసిఆర్ తనకుతానుగా నియంత అని చెప్పకనే చెప్పుకున్నారు.

# ఎన్నికల కోడ్‌తో తనిఖీల ముమ్మరం

## సామాన్యులులు, వ్యాపారుల డబ్బే పట్టుబడుతున్న వైనం

### రాజకీయ పార్టీల నుంచి పట్టుబడ్డ జాడలు మృగ్యం

హైదరాబాద్,అక్టోబర్21 తెలంగాణలో ఎన్నికల హోరు మొదలైంది. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. పెద్ద ఎత్తున డబ్బు, బంగారం, వస్తువులు పట్టుబడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభ పెట్టకుండా ఎన్నికల అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూనే బ్యాంకుల్లో అనుమానిత లావాదేవీలపై దృష్టి సారించారు. అయితే పట్టుబడుతున్న సొమ్మంతా సామాన్యులు, వ్యాపారులదే కావడం గమనార్హం. వారి అవసరాలు, లావాదేవీల కోసం పోగుచేసుకున్న డబ్బుతో వెళు తుంటే పట్టుకుంటున్నారు. అసలు రాజకీయ నేతలు మాత్రం ఎక్కడా పట్టుబడడంల ఏదు. కేవలం రోజువారీ వ్యాపార లావాదేవాల వారే పట్టుబడుతున్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో అనుమానిత నగదు లావాదేవీలపై అధికారులు నిఘా తీవ్రం చేశారు. ఖాతాల్లో భారీగా నగదు జమ, విత్‌డ్రాల సమాచారాన్ని ఎన్నికల నోడల్ ఆఫీసర్ అకౌంటింగ్‌కు రోజువారీ నివేదిక అందజేయాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ సూచించారు.


అన్ని బ్యాంకుల మేనేజర్లతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని, బ్యాంకుల్లో జరిగే డిజిటల్ లావాదేవీల్లో అనుమానిత, లెక్కకు మించిన నగదు ఖాతాలపై నిఘా ఉంచాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు. అనుమానిత లావాదేవీల సమాచారాన్ని ప్రతి రోజూ ఉదయం 10 గంటల్లోపు పంపించాలని, ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. అలాగే ఏటీఎంల్లో నగదు డిపాజిట్ చేయడానికి వినియోగించే వాహనాలపై నిఘా పెట్టాలని రొనాల్డ్ రాస్ బ్యాంకు అధికారులకు సూచించారు.

ఏటీఎం నగదు వాహనాల మాటున డబ్బు తరలించే అవకాశం ఉందని, బ్యాంకులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏటీఎంలో డబ్బు నింపే వాహనాలకు బ్యాంకులు తప్పనిసరిగా జీపీఎస్‌ను ఏర్పాటు చేసి ట్రాక్ చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, బ్యాంకు అధికారులు తరలిస్తున్న నగదుకు తప్పనిసరిగా డాక్యుమెంట్లు, క్యూఆర్ కోడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి సంబంధీకుల అకౌంట్ల నగదు లావాదేవీలను అందించాలని రొనాల్డ్ రాస్ తెలిపారు. రాజకీయ పార్టీలకు సంబంధించి నేతలు, కుటుంబ సభ్యులు రూ.లక్షకు మించిన నగదు లావాదేవీలు జరిపితే సమాచారం అందించాలని తెలిపారు. నగరంలో అణువణువుగా తనిఖీలు జరుగుతున్నాయని, పెద్ద ఎత్తున డబ్బు పట్టుబడుతోందని డిప్యూటీ డీఈవో అనుదీప్ తెలిపారు. పట్టుబడుతున్న నగదును పరిశీలించి ఎలాంటి సమస్య లేనప్పుడు వాటిని వేగవంతంగా రిలీజ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మొత్తంగా సామాన్యులే బలవుతున్నారు.

# గాజాపై బాంబుల వర్షం..

## సేఫ్ జోన్లపై ఇజ్రాయెల్ దాడులు

గాజాస్ట్రిప్, అక్టోబర్ 21 హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో గాజా అల్ల కల్లోల ంగా మారింది. లక్షలాది మంది పాలస్తీనియన్లు మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్నా రు. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం మొదలైన తర్వాత ఇప్పటివరకు దాదాపు 10లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు శరణార్థులుగా మారారు. దక్షిణ గాజా సురక్షితమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో జరుగుతున్నది వేరు. గాజాలో సురక్షితమైన జోన్లు ఏవీ లేవని ఇ జ్రాయెల్ మిలటరీ అధికారిక ప్రతినిధి నిర్ దినార్ శుక్రవారం మీడియాతో చెప్పారు. ఇజ్రాయెల్ బాంబు దాడులపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తున్నది. 'దక్షిణ గాజాలో పాలస్తీనియన్లు ఉండలేని పరిస్థితి ఏర్పడింది. గాజా అంతటా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. ఉత్తర గాజాకు వెళ్లినవారంతా మళ్లీ తిరిగి వెనక్కి వస్తున్నారు' అని ఐరాస మానవ హక్కుల అధికార ప్రతినిధి రవీనా శ్యామ్‌దాసానీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు సమకూర్చిన సామగ్రితో కూడిన వాహనాలు ఈజిప్టు-గాజా సరిహద్దులోని రఫా క్రాసింగ్ వద్ద బారులు తీరాయి. దాదాపు 200



ట్రక్కుల్లో మూడు వేల టన్నులకుపైగా సామాగ్రి అక్కడికి చేరుకున్నట్టు సమాచారం. ఈ ట్రక్కులు శనివారం లేదా ఆ తర్వాత గాజాలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటో నియె గుటెర్రస్ తాజాగా తెలిపారు. సహాయ సామాగ్రి వీలైనంత త్వరగా గాజాకు చేరుకునేలా సంబంధిత వర్గాలతో చర్చలు జరుపుతున్నట్టు ఐరాస మానవతా వ్యవహారాల విభాగం ప్రతినిధి ఒకరు మీడియాతో చెప్పారు. గాజాలోని ఖాన్‌యూనిస్‌లో పిల్లలు, మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో గాయపడుతున్నారు. గాజా దక్షిణ సరిహద్దు వెంబడి వందలాది మందిని అంబులెన్సుల్లో స్థానిక దవాఖానకు తరలిస్తున్నారు. గాజాలో రెండో అతిపెద్ద దవాఖాన 'నాజర్ హాస్పిటల్' క్షతగాత్రు లతో, శరణార్థులతో నిండిపోయింది.




## ఈ బ్యాంకుల్లో ఎఫ్‌డిపై 7.25 శాతం వరకు వడ్డీ

న్యూఢిల్లీ : ఐసిఐసిఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా(బిఒబి), హెచ్‌డిఎఫ్‌సి, బ్యాంక్ ఆఫ్ ఇండియా(బిఒఐ) ఇటీవల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై (ఎఫ్‌డి) వడ్డీని పెంచాయి. ఈ బ్యాంకుల్లో ఎఫ్‌డిపై 7.25 శాతం వరకు వడ్డీని పొందుతారు. పెట్టుబడి పెట్టే ముందు, దాని కాలవ్యవధి గురించి ఆలోచించడం ముఖ్యం, ఎందుకంటే ఇన్వెస్టర్లు మెచ్యూరిటీకి ముందే ఉపసంహరించుకుంటే పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఎఫ్‌డి మెచ్యూర్ కావడానికి ముందే వెనక్కి తీసుకుంటే 1 శాతం వరకు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఇది డిపాజిట్‌పై వచ్చే మొత్తం వడ్డీని తగ్గించవచ్చు. మొత్తం డబ్బును ఒకే ఎఫ్‌డిలో పెట్టుబడి చేయరాదు. ఒక బ్యాంకులో రూ. 10 లక్షల ఎఫ్‌డిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే, దీనికి బదులుగా రూ. 1 లక్ష చొప్పున 8 ఎఫ్‌డిలు, రూ. 50 వేల చొప్పున 4 ఎఫ్‌డిలలో ఒకటి కంటే ఎక్కువ బ్యాంకుల్లో పెట్టుబడి పెట్టండి. దీంతో మీకు మధ్యలో డబ్బు అవసరమైతే



ఎఫ్‌డిని తీసుకోవడానికి సౌకర్యంగా ఉంటుంది.

# మ్యూచువల్ ఫండ్స్‌లో ఏది ఉత్తమ?

ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్, బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్స్ వీటిలో ఏది ఎంపిక చేసుకోవాలి?

న్యూఢిల్లీ : మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్ల సంఖ్య నిరంతరం పెరుగుతోంది.

స్టాక్ మార్కెట్ కదలికలను లోతుగా అధ్యయనం చేయలేని వారు, అధిక మార్కెట్ రాబడిని పొందాలనుకునే వారు మ్యూచువల్ ఫండ్స్ పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక రకాల మ్యూచువల్ ఫండ్‌లు అందుబాటులో ఉన్నాయి. పెట్టుబడిదారుల సమయం, పరిస్థితులకు అనుగుణంగా వీటిని ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. వీటిలో ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్, బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్స్ రెండూ చాలా ప్రజాధరణ పొందినవి. ఈ రెండు మ్యూచువల్ ఫండ్స్ ప్రయోజనాలు, ప్రతికూలకతలు ఏమిటి? వీటిలో ఏ రకమైన పెట్టుబడిదారులు ఇన్వెస్ట్ చేయాలి? ఈ రెండు మ్యూచువల్ ఫండ్ల మధ్య సారూప్యతలు, తేడాలు ఏమిటి? తెలుసుకుందాం.




ఈ రెండూ విభిన్నమైనవి..

ఫ్లెక్సీ క్యాప్ మ్యూచువల్ ఫండ్, బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్ ఈ రెండు మ్యూచువల్ ఫండ్‌లు విభిన్న పోర్ట్‌ఫోలియో ప్రయోజనాలను అందించడానికి ప్రాధాన్యతనిస్తాయి. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ అంటే అన్ని రకాల మార్కెట్ క్యాప్‌ల షేర్లలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్ అని చెప్తారు. ఫ్లెక్సీ క్యాప్ మ్యూచువల్ ఫండ్ పోర్ట్‌ఫోలియోలో మీరు లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ అనే మూడు రకాల షేర్లను పొందుతారు. అయితే ఫ్లెక్సీ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌కు కూడా కొన్ని పరిమితులు ఉన్నాయి. ఈ మ్యూచువల్ ఫండ్స్ అతిపెద్ద పరిమితి ఏమిటంటే, ఈ ఫండ్స్ ఈక్విటీలలో మాత్రమే ఇన్వెస్ట్ చేస్తాయి. అంటే అటువంటి మ్యూచువల్ ఫండ్‌లు మీకు ఈక్విటీ పరిధిలో మాత్రమే విభిన్నమైన పోర్ట్‌ఫోలియో ప్రయోజనాన్ని అందిస్తాయి. అయితే బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్ పరిధి విస్తృతమైనది. బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్‌లో ఈక్విటీ, డెట్ సాధనాలు రెండూ ఉన్నాయి.

మీకు ఏది మంచిది?

ఫ్లెక్సీ క్యాప్ మ్యూచువల్ ఫండ్, బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్ అనే రెండు రకాల మ్యూచువల్ ఫండ్స్‌లో దేనిని ఎంపిక చేసుకోవాలి. విశ్లేషకులు ఈ రెండు ఫండ్‌లు తమదైన రీతిలో సరైనవని అంటున్నారు. మీకు ఏది మంచిది అనేది మీ ప్రత్యేక అవసరాలపై ఆధారపడి ఉంటుంది.

రిస్క్, రిటర్న్ ఆధారంగా ఎంచుకోండి

మీరు తక్కువ రిస్క్ తీసుకోవాలనుకుంటే, మీ డబ్బును సురక్షితంగా ఉంచుకోవాలనుకుంటే బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్ మంచి ఎంపికగా చెప్తారు. మార్కెట్‌లో ఆకస్మిక హెచ్చుతగ్గులు ఏర్పడినప్పటికీ ఈ ఫండ్‌లు తక్కువగా ప్రభావితమవుతాయి. అయితే వీటిలో రాబడి కూడా చాలా తక్కువగా ఉంటుంది. అయితే ఫ్లెక్సీ ఫండ్స్‌తో రిస్క్ ఎక్కువగా ఉంటుంది, కానీ అత్యధిక రాబడిని పొందే అవకాశాలు కూడా ఉన్నాయి. సంక్షిప్తంగా ఫ్లెక్సీ ఫండ్స్ రిస్క్‌-తీసుకునే పెట్టుబడిదారులకు మంచి ఎంపిక, అయితే పెట్టుబడి భద్రతను ఇష్టపడే పెట్టుబడిదారులకు బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్స్ ఉత్తమం అని చెప్పవచ్చు.

# కోటక్ మహీంద్రా బ్యాంక్ నికర లాభం రూ.3,191 కోట్లు

దిల్లీ: ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ కోటక్ మహీంద్రా సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ. 3,191 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంతో పోలిస్తే లాభం 23.66% పెరిగింది.

అప్పటి లాభం రూ. 2,581 కోట్లు. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం రూ. 5,099 కోట్ల నుంచి రూ. 6,297 కోట్లకు పెరిగింది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1.72 శాతంగా నమోదయ్యాయి. గతేడాది ఇది 2.08 శాతంగా ఉంది. యెస్ బ్యాంకు నికర లాభంలో వృద్ధి

యెస్ బ్యాంకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నికర లాభం 47.4 శాతం పెరిగి రూ. 225.21 కోట్లకు చేరుకుంది. గతేడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకు నికర లాభం రూ. 152.82 కోట్లుగా ఉంది. స్థూల నాన్‌-పెర్ఫార్మింగ్ అసెట్ (%చీూా%) నిష్పత్తి 2 శాతంగా ఉంది. నికర %చీూా% నిష్పత్తి 0.90 శాతంగా ఉంది. డిపాజిట్లలో గతేడాదితో పోలిస్తే.. 17.20% వృద్ధి నమోదైంది. గత త్రైమాసికంతో పోలిస్తే 6.80% పెరిగి రూ. 2.34 లక్షల కోట్లకు చేరుకున్నాయి. 14% పెరిగిన ఐడీబీఐ బ్యాంకు ఆదాయం

దేశంలోని అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసీ నియంత్రణలో ఉన్న ఐడీబీఐ బ్యాంకు, సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో నికర లాభం 60% పెరిగి రూ. 1,323 కోట్లకు చేరుకుంది. గతేడాది ఇదేకాలంలో రూ. 828 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. సెప్టెంబర్ త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ. 6,924 కోట్లుగా ఉంటే, గతేడాది ఇదే కాలంలో ఆదాయం రూ. 6,066 కోట్లుగా నమోదైందని ఐడీబీఐ బ్యాంకు పేర్కొంది. బ్యాంకు నికర ఎన్‌పీఏ 0.39 శాతంగా ఉంది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఎన్‌పీఏ 1.15%. బ్యాంకు క్యాపిటల్ అడిక్వసీ రేషియో గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంతో పోలిస్తే (19.48 శాతం నుంచి) 21.26 శాతానికి పెరిగింది.



## ఆఫ్గానిస్తాన్‌తో మ్యాచ్.. పాకిస్తాన్ గెలవడం కష్టమే! ఒక వేళ అది జరిగితే

వన్డే ప్రపంచకప్‌-2203లో వరుసగా రెండు ఓ?టములు చవిచూసిన పాకిస్తాన్.. ఇప్పుడు మరో ఆసియా జట్టుతో తలపడేందుకు సిద్ధమైంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఆక్టోబర్ 23న చెన్నై వేదికగా ఆఫ్గానిస్తాన్‌తో పాక్ అమీతుమీ తెల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి తిరిగి కమ్‌బ్యాక్ ఇవ్వాలని బాబర్ సేన భావిస్తోంది. మరోవైపు ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌కే షాకిచ్చిన ఆఫ్గాన్.. పాకిస్తాన్‌ను కూడా మట్టి కరిపించాలని వ్యూహాలు సిద్ధం చేస్తోంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ ఆటగాడు రమీజ్ రజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చెపాక్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ కంటే ఆఫ్గానిస్తాన్ కాస్త ఫేవరెట్‌గా కన్పిస్తోంది అని రమీజ్ రాజా అభిప్రాయపడ్డాడు. 'పాకిస్తాన్ తిరిగి కోలుకోవడం చాలా కష్టం. చెన్నైలో ఆఫ్గానిస్తాన్‌తో జరగనున్న మ్యాచ్‌లో ఏదైనా జరగవచ్చు. ఆఫ్గానిస్తాన్ స్పిన్నర్లను మా బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటారన్నది వేచి చూడాలి. ఒక వేళ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తే పాకిస్తాన్‌పై ఆఫ్గాన్ కచ్చితంగా పై చేయి సాధిస్తుంది. అదే వికెట్‌పై ఇంగ్లండ్‌పై ఆఫ్గాన్ ఏమి చేసిందే మనం చూశామని" తన యూట్యూబ్ ఛానల్‌లో రమీజ్ రజా పేర్కొన్నాడు. కాగా అంతర్జాతీయ వన్డేల్లో పాకిస్తాన్‌పై ఆఫ్గానిస్తాన్ ఇప్పటివరకు ఒక్కసారి కూడా విజయం సాధించలేదు. ఇరు జట్లు ముఖాముఖి 7 సార్లు తలపడగా.. అన్ని మ్యాచ్‌ల్లోనూ పాకిస్తానే విజయం సాధించింది. అయితే చాలాసార్లు మాత్రం పాకిస్తాన్‌కు ఆఫ్గాన్ గట్టిపోటీ ఇచ్చింది.

(ప్రపంచ కప్ 2023) 19వ మ్యాచ్ ఈరోజు లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో నెదర్లాండ్స్ వర్సెస్ శ్రీలంకమధ్య జరుగుతోంది.

ఈ మ్యాచ్‌లో డచ్ జట్టు కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. నెదర్లాండ్స్ ఇన్నింగ్స్‌లో శ్రీలంక కెప్టెన్ కుశాల్ మెండిస్ తప్పిదం కారణంగా డచ్ జట్టు బౌండరీ కొట్టకపోయినా.. పరుగులు తీయలేకపోయినా 5 పరుగులు సాధించింది. అది ఎలాగో ఇప్పుడు చూద్దాం..

శ్రీలంక జట్టు ఇన్నింగ్స్‌లో 43వ ఓవర్‌ను చమిక కరుణరత్నే బౌలింగ్ చేశాడు. అతని ఓవర్ రెండో బంతికి, సీబ్రాండ్ ఎంగిల్‌బ్రెచ్ట్ ఆఫ్ సైడ్‌లో షాట్ కొట్టడానికి ప్రయత్నించాడు. కానీ, బంతి తప్పిపోయింది. బంతి తిరిగి బౌన్స్ అయింది. వికెట్ కీపర్ మెండిస్ నేలపై మోకరిల్లి బంతిని పట్టుకునేందుకు ప్రయత్నించగా, బంతి అతని చేతుల్లోంచి జారి నేలపై ఉంచిన హెల్మెట్‌కు తగిలింది. దీంతో అంపైర్ నెదర్లాండ్స్‌కు పెనాల్టీగా 5




పరుగులు ఇవ్వడంతో కెప్టెన్, బౌలర్ ఇద్దరి ముఖాలు వాడిపోయాయి.

ఐసీసీ నిబంధనల ప్రకారం నేలపై ఉంచిన హెల్మెట్‌కు బంతి తగిలితే బ్యాటింగ్‌కు దిగిన జట్టుకు పెనాల్టీగా ఐదు పరుగులు లభించడం గమనార్హం. తరచుగా వికెట్ కీపర్లు స్పిన్ బౌలర్‌లకు వ్యతిరేకంగా హెల్మెట్‌లను ధరించడం, ఫాస్ట్ బౌలర్‌లకు వ్యతిరేకంగా వాటిని నేలపై ఉంచడం కనిపిస్తోంది. ఈ కారణంగా, కొన్నిసార్లు బంతి హెల్మెట్‌తో తాకినట్లయితే పెనాల్టీ విధించబడుతుంది.

## క్లాసెన్ విధ్వంసకర శతకం..

### ఇంగ్లండ్ టార్గెట్ 400 పరుగులు

వన్డే ప్రపంచకప్‌-2023లో ముంబై వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ?మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ప్రోటీస్ బ్యాటర్లు ఇంగ్లండ్ బౌలర్ల భరతం పట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 399 పరుగుల భారీ స్కోర్ సాధించింది.

ప్రోటీస్ బ్యాటర్లలో హెన్రిస్ క్లాసన్ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. 67



బంతులు ఎదుర్కొన్న క్లాసెన్ 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 109 పరుగులు చేశాడు. అతడితో పాటు ఓపెనర్ రీజా హెండ్రిక్స్(85), మార్కో జాన్సెన్(75) రాస్సీ వాన్ డెర్ డస్సెన్(60), పరుగులతో అదరగొట్టారు. ఇంగ్లండ్ బౌలర్లలో టాప్లీ 3 వికెట్లు పడగొట్టగా.. రషీద్, గస్ అట్కిన్సన్ రెండు వికెట్లు సాధించారు.

## ఆఫ్గానిస్తాన్‌తో మ్యాచ్.. పాకిస్తాన్ గెలవడం కష్టమే! ఒక వేళ అది జరిగితే

వన్డే ప్రపంచకప్‌-2203లో వరుసగా రెండు ఓ?టములు చవిచూసిన పాకిస్తాన్.. ఇప్పుడు మరో ఆసియా జట్టుతో తలపడేందుకు సిద్ధమైంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఆక్టోబర్ 23న చెన్నై వేదికగా ఆఫ్గానిస్తాన్‌తో పాక్ అమీతుమీ తెల్చుకోనుంది.

ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి తిరిగి కమ్‌బ్యాక్ ఇవ్వాలని బాబర్ సేన భావిస్తోంది.

మరోవైపు ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌కే షాకిచ్చిన ఆఫ్గాన్.. పాకిస్తాన్‌ను కూడా మట్టి కరిపించాలని వ్యూహాలు సిద్ధం చేస్తోంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ ఆటగాడు రమీజ్ రజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చెపాక్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ కంటే ఆఫ్గానిస్తాన్ కాస్త ఫేవరెట్‌గా కన్పిస్తోంది అని రమీజ్ రాజా అభిప్రాయపడ్డాడు. మరోవైపు ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌కే షాకిచ్చిన ఆఫ్గాన్.. పాకిస్తాన్‌ను కూడా మట్టి కరిపించాలని వ్యూహాలు సిద్ధం చేస్తోంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ ఆటగాడు రమీజ్ రజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చెపాక్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ కంటే ఆఫ్గానిస్తాన్ కాస్త ఫేవరెట్‌గా కన్పిస్తోంది అని రమీజ్ రాజా అభిప్రాయపడ్డాడు.



# మరో డ్రీమ్‌ప్రాజెక్ట్ కి నయనతార సైన్



రెమ్యునరేషన్ ఎంతో తెలుసా?

లేడి సూపర్ స్టార్ నయనతార జోరు మామూలుగా లేదు. ఇటివలే షారుక్ ఖాన్ 'జవాన్'తో నేషనల్ వైడ్ బ్లాక్ బస్టర్ ని అందుకుంది. ఇప్పుడు మరో డ్రీమ్ ప్రాజెక్ట్ కి సైన్ చేస్తోంది. కమల్ హాసన్, మణిరత్నం కలయికలో ఓ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో కథానాయికగా నయనతార ని ఎంచుకున్నారు మేకర్స్.

ఇప్పటివరకూ దాదాపు అగ్ర కథానాయకులందరితో జోడి కట్టింది నయన్. కానీ కమల్ హాసన్ తో నటించే అవకాశం రాలేదు. కమల్ హాసన్ తో పని చేయడం తన డ్రీమ్ అని చాలా సందర్భాల్లో చెప్పింది. ఇప్పుడా డ్రీమ్ తీరబోతుంది.

అయితే ఈ సినిమా కోసం నయనతార రేమ్యునిరేషన్ రికార్డ్ రేంజ్ లో వుంది. జవాన్ కోసం దాదాపు 10కోట్లు తీసుకుంది నయన్. ఇప్పుడు కమల్ హాసన్ సినిమాకి రేమ్యునిరేషన్ మరింత పెంచింది. 12 కోట్ల రూపాయిలు ఈ సినిమా కోసం రేమ్యునిరేషన్ గా అందుకోనుందని సమాచారం. ఈ రేంజ్ లో రేమ్యునిరేషన్ తీసుకుంటున్న తొలి సౌత్ హీరోయిన్ గా కూడా రికార్డ్ క్రియేట్ చేసింది నయన్. కమల్ హాసన్ మణిరత్నం కలసి గతంలో 'నాయకుడు' చిత్రంతో అలరించారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత మళ్ళీ కలసి చేస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు వున్నాయి.

## ఆకట్టుకుంటున్న మంగళవారం టీజర్

పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'మంగళవారం'.క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి 'ఆర్ఎక్స్ 100' ఫేం అజయ్ భూపతి దర్శకుడు. తెలుగు, తమిళ, మలయాళం. కన్నడ, హిందీ భాషల్లో నవంబర్ 17న ఈ సినిమా విడుదల కానుంది. 'మంగళవారం' సినిమా ట్రైలర్‌ను శనివారం మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే గ్రామీణ నేపథ్యంలో వరుస హత్యల ఇతివృత్తంతో సాగే కథలాగా ఉంది. ప్రతి మంగళవారం ఆ గ్రామంలో జరిగే మరణాలకు కారణం ఏంటి? అన్నది సస్పెన్స్ గా చూపించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి ట్విట్టర్ వేదికగా చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. "మంగళవారం' సినిమా నిర్మాతలు స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ నాకు సన్నిహితులు. స్వాతిరెడ్డి ఎంతో డైనమిక్ అమ్మాయి. మా అమ్మాయి శ్రీజకి మంచి స్నేహితురాలు. నాకు యువత, అందులోనూ యంగ్ విమెన్ సినిమా ఇండస్ట్రీలో వివిధ శాఖల్లోకి ఎంటర్ అవుతుంటే చాలా ఎగ్జైటింగ్‌గా ఉంటుంది. ఎ ా ళ్ల ఆలోచనలు కొత్తగా న్యూ ఎనర్జీతో ఉంటాయి. ఫిలిం మేకింగ్, మార్కెటింగ్‌లకి ఒక కొత్త డైరెక్షన్‌ని ఇవ్వగలరు. స్వాతిరెడ్డి లాంటి యంగ్‌స్టర్స్ ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసి అజయ్ భూపతిలాంటి ఓ టాలెంటెడ్ డైరెక్టర్‌తో కలిసి తొలి ప్రయత్నంగా ఈ సినిమా చేయటం ఎంతో సంతోషం. విలేజ్ నేపథ్యంలో రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా ట్రైలర్‌ను నా చేతులమీదుగా విడుదల చేయడం ఆనందంగా ఉంది.



# మళ్లీ బేబి కాంబో రాబోతుందా..?

ఆకట్టుకుంటున్న పోస్టర్

ఈ ఇయర్ టాలీవుడ్ కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సినిమా 'బేబి'. ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా.. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని ఘన విజయం సాధించింది. ఇప్పుడీ బ్లాక్‌బస్టర్ కాంబో (ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య) మళ్లీ రిపీట్ కాబోతోంది. 'బేబి'తో 100 కోట్ల గ్రాసింగ్ ప్రొడక్షన్ హౌస్‌గా మారిన మాస్ మూవీ మేకర్స్ , 'కలర్ ఫోటో'తో నేషనల్ అవార్డ్ గెల్చుకున్న అమృతా ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నాయి. ఈ సినిమాకు సంబంధి ంచిన అధికారిక ప్రకటనను తెలియ జేస్తూ మేకర్స్ ఓ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో సముద్రం ఒడ్డున వైష్ణవి చైతన్య పడవపై కూర్చుని బాధపడుతుండగా.. ఆనంద్ దేవరకొండ తనని చేతులలోకి తీసుకుని ఓదార్చే ప్రయత్నం చేస్తున్నారు. పోస్టర్ చూస్తుంటే ఇది కూడా ఓ మంచి క్లాసిక్ లవ్ స్టోరీ అనేది అర్థమవుతోంది. 'బేబి' సినిమాను యూత్ ఫుల్ ఎమోషనల్ ఎంటర్ టైనర్‌గా రూపొందించి మెగాస్టార్

చిరంజీవి నుంచి సాధారణ ప్రేక్షకుల వరకు అందరి ప్రశంసలు అందుకున్న

దర్శకుడు సాయి రాజేశ్ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అందిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్‌కేఎన్‌తో కలిసి సాయి రాజేష్ ప్రొడ్యూసర్ గానూ వ్యవహరి స్తున్నారు. నూతన దర్శకుడు రవి నంబూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు.

# మహాభారత కాన్సెప్ట్‌తో కశ్మీర్‌ఫైల్ దర్శకుడి కొత్త సినిమా




## సినిమాపై భారీ అంచనాలు

ది కశ్మీర్ ఫైల్స్ సినిమాతో వివేక్ అగ్నిహోత్రి సృష్టించిన రికార్డులు అంతా ఇంతా కాదు. చిన్న సినిమాగా రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర కళ్లు చెదిరే కలెక్షన్‌లు కొల్లగొట్టింది. గతేడాది ఫిబ్రవరి చివరి వారంలో రిలీజైన ఈ సినిమా ఏకంగా రూ.350 కోట్లు కొల్లగొట్టి హిందీ నాట సరికొత్త రికార్డులు నెలకొల్పింది. ప్రాపగాండ సినిమా అని, కశ్మీరీ పండిట్ల ఊచకోత గురించి ఒకవైపే చెప్పారని ఎన్ని కామెంట్లు వచ్చినా.. జనాలు మాత్రం ఎగబడి మరీ సినిమా చూశారు. దక్షిణాదిన పెద్దగా ఆడలేదు కానీ.. ఉత్తరాదిన మాత్రం దాదాపు నెల రోజుల పాటు చాలా చోట్ల హౌజ్‌ఫుల్ బోర్డులు పడ్డాయి. ఇక అలాంటి హిట్టు సినిమా తర్వాత ది వాక్సిన్ వార్ అనే సినిమాతో ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అగ్నిహోత్రి. ఈ సినిమా తొలివారమే టప్పా కట్టేసింది. నిజానికి ఈ సినిమాకు రివ్యూలు పాజిటీవ్ గానే వచ్చాయి. అయితే చేదు జ్ఞాపకాల్ని మిగిల్చిన కరోనా మహమ్మారి కాన్సెప్ట్‌తో సినిమా అనే సరికి ఎవ్వరిలో పెద్దగా ఇంట్రెస్ట్ లేదు. పాన్ ఇండియా లెవల్లో రిలీజైన ఈ సినిమా ఫైనల్ రన్‌లో పోస్టర్ ఖర్చులను కూడా వెనక్కి తీసుకురాలేకపోయింది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ దర్శకుడు తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఇక ఈ సారి మహాభారతం వంటి ఎపిక్ స్టోరీని సినిమాగా తెరకెక్కించడానికి సిద్ధమయ్యాడు. అత్యధికంగా అమ్ముడయన నోవెల్‌గా ప్రసిద్ధిగాంచిన పర్వను బేస్ చేసుకుని వివేక్ అగ్నిహోత్రి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు.మూడు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు పల్లవి జోషి నిర్మాత. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది. ఇక ఈ సినిమా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు టాక్. అంతేకాకుండా దాదాపుగా ది కాశ్మీర్ ఫైల్స్, ది వ్యాక్సిన్ వార్ సినిమాల్లోని నటీనటులనే ఈ ప్రాజెక్ట్‌లో తీసుకోబోతున్నారట.

# టైగర్ కి పెరుగుతున్న థియేటర్ కౌంట్.

## విక్రమార్కుడు తర్వాత ఇదే ఫస్ట్ టైమ్




మాస్ మహారాజ రవితేజ నటించిన లేటెస్ట్ సినిమా టైగర్ నాగేశ్వర రావు. పాన్ ఇండియా మార్కెట్ ని టార్గెట్ చేస్తూ తెరకెక్కిన ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 20న ఆడియన్స్ ముందుకి వచ్చింది.

క్రిటిక్స్ టైగర్ నాగేశ్వర రావు సినిమాపై నెగటివ్ కామెంట్స్ చేసారు కానీ ఆడియన్స్ మాత్రం ఈ సినిమాని యాక్సెప్ట్ చేసారు. ముఖ్యంగా రవితేజ ఫ్యాన్స్ టైగర్ నాగేశ్వర రావు సినిమాని ఆన్ లైన్ అండ్ ఆఫ్ లైన్ లో ఎలివేషన్స్ ఇచ్చి మరీ లేపుతున్నారు. విక్రమార్కుడు సినిమా తర్వాత రవితేజ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ ఇచ్చింది టైగర్ నాగేశ్వర రావు సినిమాలోనే%రా% మాస్ పెర్ఫార్మెన్స్ అంటూ రవితేజ ఫ్యాన్స్ సినిమాని ఎంజాయ్ చేస్తున్నారు. డే 1తో పోల్చుకుంటే డే 2 టైగర్ నాగేశ్వర రావు కలెక్షన్స్ లో సాలిడ్ గ్రోత్ కనిపించడం గ్యారెంటీ.

లియో, భగవంత్ కేసరి సినిమాల రిలీజ్ కారణంగా టైగర్ నాగేశ్వర రావు సినిమాకి ఆశించిన స్థాయి థియేటర్స్ రాలేదు. దీంతో రవితేజ ఫ్యాన్స్ మా హీరో సినిమాకి తక్కువ థియేటర్స్ ఇచ్చారు అంటూ సోషల్ మీడియాలో రచ్చ చేసారు. ఇప్పుడు డే 2 నుంచి అన్ని సెంటర్స్ లో భగవంత్ కేసరి సినిమాకి థియేటర్స్ పెరుగుతున్నాయి.

లియో, భగవంత్ కేసరి నుంచి థియేటర్స్ టైగర్ నాగేశ్వర రావుకి షిఫ్ట్ అవ్వనున్నాయి. మొదటి రోజు టైగర్ నాగేశ్వర రావు సినిమాకి 500-600 థియేటర్స్ మాత్రమే లభించాయి. ఇప్పుడు ఈ కౌంట్ 800 వరకూ చేరనుంది. ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది కాబట్టి టైగర్ నాగేశ్వర రావు సినిమాకి రిపీట్ ఆడియన్స్ ఉంటారు. ఈ ఆడియన్స్ ని మండే వరకూ హోల్డ్ చేయగలిగితే చాలు టైగర్ నాగేశ్వర రావు సినిమా దాదాపు బ్రేక్ ఈవెన్ మార్క్ చేరినట్లే.